## సేవింగ్స్ అకౌంట్స్‌లో నగదుకు లిమిట

ఇటీవల కాలంలో పరిస్థితులన్నీ పూర్తిగా మారిపోయాయి. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు, పాన్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ కంపల్సరీ అయిపోయింది. బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయాలంటే..ఖాతాదారుడికి ఖచ్చితంగా ఆధార్, పాన్ కార్డు ఉండి తీరాలి. అలా అయితేనే బ్యాంక్‌లో ఖాతా తెరుస్తున్నారు. అయితే బ్యాంక్ ఖాతాల్లో వివిధ రకాలు ఉన్నాయి.


# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


## ఇంటి అద్దెలతో సంపాదన..

ఉన్నత చదువులు, ఉపాధి కోసం చాలామంది గ్రామాల నుంచి పట్టణాలు, నగరాలకు వస్తుంటారు. రోజూ స్వగ్రామం నుంచి కాలేజీ, ఆఫీసులకు ప్రయాణించడం కష్టం కాబట్టి, నగరంలోనే ఇళ్లు అద్దెకు తీసుకుంటారు. ప్రస్తుతం ఇలాంటి వారితో నగర జనాభా వేగంగా పెరుగుతోంది.


సూర్యాపేట | శనివారం | 19-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 258 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## మంత్రులే దించేయాలని చూస్తున్నారు...

# రేవంత్ రెడ్డి జాగ్రత్తపడాలి

హైదరాబాద్,అక్టోబర్18,(నిజం చెపుతాం) ప్రజల్లో రేవంత్ రెడ్డిపై వ్యతిరేకత రావాలని కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులే చూస్తున్నారని, ఆయన జాగ్రత్తపడకపోతే చిక్కులు తప్పవని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయనను పీఠం నుంచి దింపేయాలని గోతికాడ నక్కల్లా మంత్రులు చూస్తున్నారని వ్యాఖ్యానించారు. హైడ్రా, మూసీ, గ్రూప్-1 విషయంలో రేవంత్ రెడ్డి జాగ్రత్తపడాలని, లేదంటే ఇబ్బందులు తప్పవని అలర్ట్ చేశారు. బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... ప్రజల పట్ల, విద్యార్థుల పట్ల ప్రభుత్వం దుర్మార్గంగా, రాక్షసంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వం చిల్లర రాజకీయం చేస్తోందని, పేదల పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు.

# పాలన చేతకాక పనికిమాలిన మాటలు..

- రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిపోయిందంటూ ఎద్దేవా
- ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు పరిపాలన ఉందని మండిపాటు
- కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని విభాగాల్లో అభివృద్ధి చెందిందన్న కేటీఆర్



హైట్కదరాబాద్,అక్టోబర్18,((నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి తీవ్ర విమర్శలతో విరుచుకుపడ్డారు. 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా రేవంత్ రెడ్డి సర్కార్‌పై దుమ్మెత్తిపోశారు. పాలన చేతకాక పనికిమాలిన మాటలు... పాగల్ పనులు... వెరసి తెలంగాణ రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిపోయిందంటూ ఎద్దేవా చేశారు.ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు పరిపాలన ఉందని దుయ్యబట్టారు. అభివృద్ధి చేయడం తెలియక మూసీ మురుగులో పొర్లుతున్న కాంగ్రెస్... తనకు అంటిన బురదను అందరికీ అంటించాలని చూస్తోందని విమర్శించారు. మూసీ ప్రాజెక్టుతోనే హైదరాబాద్ అభివృద్ధి అవుతుందన్న చేతకాని దద్దమ్మ తెలుసుకోవాల్సింది చాలా ఉందని అన్నారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. మూసీ ప్రాజెక్టుతో సంబంధం లేకుండానే తలసరి ఆదాయంలో (పర్ క్యాపిటాలో) తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్ అయిం మూసీ ప్రాజెక్టులో రూ. 1,50,000 కోట్లు దోచుకోకుండానే జీడీపీ అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానం సాధించింది. బిల్డర్లను, రియల్టర్లను బెదిరించకుండానే ఐటీ ఎగుమతుల్లో బెంగళూరును హైదరాబాద్ దాటేసింది. మీ బడే భాయ్ మోదీ ఐటీఐఆర్‌ని రద్దు చేసినా తెలంగాణకు ఒక రూపాయి సహాయం చెయ్యకపోయినా, ఐటీ ఎగుమతులలో 2035లో చేరుకోవాల్సిన టార్గెట్‌ను పదకొండేళ్ల ముందే 2023లో చేర్చిన ఘనత కేసీఆర్ నాయకత్వానిది.ఢిల్లీకి డబ్బు సంచులు పంపకుండానే తెలంగాణ విత్తన భాండాగారమైంది. దేశంలోనే ధాన్యరాశిగా మారింది.పేదల కంట కన్నీరు లేకుండానే పారిస్, బొగాట, మెక్సికో సిటీ, మాంట్రియల్‌లను అధిగమించి ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రీన్ సిటీ అవార్డును హైదరాబాద్ దక్కించుకుంది.మూసీ నదికి అటుఇటు అభివృద్ధి, ఆకాశ హర్మ్యాలు కడుతున్నప్పుడు మరి ఫోర్త్ సిటీ ఎందుకు? మూసీ పక్కన పెట్టుబడి పెట్టేందుకు ఫోర్ బ్రదర్స్ మనీ స్పిన్నింగ్ కోసమా? ఫ్యూచర్ సిటీ అని పొంకణాలు ఎందుకు? అంటూ కేటీఆర్ నిలదీశారు. ఎత్తైన కుర్చీలో కూర్చుంటేనో.. సమావేశాల్లో తల కిందకి, మీదకి తిప్పితేనో అభివృద్ధి జరగదని చురకలంటించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నా అంటూ ప్రభుత్వ బడి పిల్లల ఇజ్జత్ తీయకు అని రేవంత్ రెడ్డిని విమర్శించారు. కేసీఆర్ ప్రారంభించిన గురుకులాల్లో చదువుకున్న విద్యార్థులు అద్భుతమైన ఇంగ్లిష్ మాట్లాడతారు. ప్రపంచవ్యాప్తంగా గొప్ప గొప్ప ఉద్యోగాలు చేస్తున్నారని కేటీఆర్ చెప్పుకొచ్చారు.



# ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం

## - మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద,అక్టోబర్18,(నిజం చెపుతాం) ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా ఇప్పటి వరకు దాదాపు 100 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక 48 గంటల్లోనే ఈ పథకాన్ని అమలులోకి తెచ్చామన్నారు. గద్వాలలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పులమయంగా మార్చారని బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పించారు.ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పును తెలంగాణపై మోపారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఏర్పడే నాటికి రూ.40 వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రానివారు స్థానిక కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. రూ.2 లక్షల లోపు రుణమాఫీకి కట్టుబడి ఉన్నామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తామన్నారు.

# తక్కువ ధరకే వంట నూనె అందించాలని నిర్ణయించాం

- విజయవాడ వంట నూనె దిగుమతిదారులతో మంత్రి నాదెండ్ల సమావేశం
- కూటమి ప్రభుత్వం ప్రజలకు భారీ ఊరట కలిగించిందన్న నాదెండ్ల
- ప్రజల నుంచి సబ్సిడీ వంట నూనెకు ఆదరణ పెరుగుతోందని వెల్లడి

విజయవాడ,అక్టోబర్18,(నిజం చెపుతాం) పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు వంట నూనె దిగుమతిదారులతో సమావేశం నిర్వహించారు. విజయవాడ సివిల్ సప్లయ్స్ భవనంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాదెండ్ల మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు భారీ ఊరట కల్పించిందని తెలిపారు. పెరిగిన ధరల నుంచి ప్రజలను కాపాడేందుకు తక్కువ ధరకే వంట నూనెను అందించాలని నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. అందులో భాగంగా పామాయిల్ లీటరు రూ.110... సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124కే ప్రజలకు అందుబాటులో ఉంచామని నాదెండ్ల వివరించారు. ప్రజల నుంచి సబ్సిడీ వంట నూనెకు ఆదరణ పెరుగుతుందని అన్నారు. దీంతో దిగుమతి దారులు నుంచి ఇబ్బందులు లేకుండా సప్లయ్ పెంచడం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచిన నేపథ్యంలో వంట నూనెల ధరలు పెరిగే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజలకు ఇబ్బందులు తగ్గించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశంగా సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. వంట నూనెల దిగుమతి దారులు సప్లయ్ పెంచాలని, అదే సమయంలో సకాలంలో సప్లయ్ అందించాలని కోరామని వెల్లడించారు.



## కందిపప్పు సరఫరాదారులను నిలదీసిన మంత్రి...

కందిపప్పు సరఫరాదారులతోనూ మంత్రి నాదెండ్ల సమావేశం నిర్వహించారు. మార్కెట్ ధరలకు కందిపప్పు కొనుగోలు చేసి సబ్సిడీ ధరలపై పేద ప్రజలకు కందిపప్పు సరఫరా చేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి సరఫరా దారులు సహకరించక పోవడాన్ని మంత్రి నాదెండ్ల అసహనం వ్యక్తం చేశారు. టెండర్ లో పేర్కొన్న విధంగా పూర్తి స్థాయిలో కందిపప్పు సరఫరా చేయాలని, అదే విధంగా నాణ్యమైన కందిపప్పు సరఫరా చేయకపోతే చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజల కోసం కూటమి ప్రభుత్వం నష్టాన్ని భరిస్తూ సబ్సిడీ పై కందిపప్పు అందించాలనే ఆశయంతో పనిచేస్తుందని అందుకు అందరూ సహకరించాలన్నారు. కందిపప్పు సరఫరా చేయడానికి ఇబ్బందులు ఉంటే తెలపాలన్నారు. కందిపప్పు సరఫరా విషయంలో జరిగిన జాప్యంపై సరఫరా దారులు చెప్పిన అంశాలను మంత్రి నాదెండ్ల తోసిపుచ్చారు.



# మేం పోలీసులం కాదు...

న్యూఢిల్లీ,అక్టోబర్18,(నిజం చెపుతాం) ఆర్బీఐ (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) మార్కెట్‌పై నిఘా మాత్రమే ఉంచుతుందని, కానీ పోలీసుల మాదిరి వ్యవహరించలేదని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఫైనాన్షియల్ మార్కెట్‌పై గట్టి నిఘా మాత్రం ఉంటుందని స్పష్టం చేశారు. అవసరమైన సమయంలో నియంత్రణ చర్యలు చేపడతామన్నారు.నవీ ఫిన్‌సర్వ్ లిమిటెడ్ సహా నాలుగు సంస్థలు రుణాలు మంజూరు చేయకుండా ఆర్బీఐ నిన్న ఆంక్షలు విధించింది. మరుసటి రోజే ఆర్బీఐ గవర్నర్ ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం గమనార్హం. కాగా, అక్టోబర్ 21వ తేదీ నుంచి కొత్త రుణాలను మంజూరు చేయవద్దని నవీ ఫిన్‌సర్వ్ సహా నాలుగు సంస్థలను ఆర్బీఐ ఆదేశించింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు వెల్లడి కావడంతో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది.



# స్కిల్ యూనివర్సిటీ కోసం రేవంత్ రెడ్డికి రూ.100 కోట్ల విరాళం

## అదానీ ఫౌండేషన్ తరఫున ఈ మొత్తాన్ని అందించిన అదానీ గ్రూప్ అధినేత

హైదరాబాద్,అక్టోబర్18,(నిజం చెపుతాం) అదానీ గ్రూప్ సంస్థల అధినేత గౌతమ్ అదానీ తెలంగాణలో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల విరాళం ఇచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్కును అందించారు. అదానీ ఫౌండేషన్ తరఫున ఈ మొత్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తదితరులు పాల్గొన్నారు.యువతలో నైపుణ్యం పెంచేలా రంగారెడ్డి జిల్లా ముచ్చర్లలోని బేగరికంచెలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసింది. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ స్కిల్ యూనివర్సిటీలో 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణను ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. ప్రతి ఏడాది లక్ష మందికి శిక్షణ ఇచ్చేలా రానున్న కాలంలో ఈ యూనివర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగుతాయి.



# విశాఖలోనూ నారా లోకేశ్ ప్రజా దర్బార్...

వైశాఖ,అక్టోబర్18,(నిజం చెపుతాం) మంత్రి నారా లోకేశ్ సాక్షి మీడియాపై పరువునష్టం దావా కేసులో కోర్టుకు హాజరయ్యేందుకు ఇవాళ విశాఖపట్నం వచ్చారు. ఆయనను కలిసేందుకు ఈ సాయంత్రం విశాఖ జిల్లా పార్టీ కార్యాలయానికి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున చేరుకున్నారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ విశాఖ టీడీపీ కార్యాలయంలో వినతుల స్వీకరణ కార్యక్రమం 'ప్రజాదర్బార్' నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారు... ప్రజాదర్బార్ లో మంత్రి నారా లోకేశ్ ను స్వయంగా కలిసి సమస్యలు విన్నవించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతగొందిలో గిరిజన కుటుంబానికి చెందిన ఐసరం రత్నాలమ్మ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. ఇటీవల తన భర్త అనారోగ్యానికి గురై మరణించాడని, ముగ్గురు పిల్లల పోషణ భారంగా మారిందని కన్నీటిపర్యంతమయ్యారు. బీఎస్సీ, బీఈడీ చదివిన తనకు ఏదైనా ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మెగా డీఎస్సీలో గిరిజన ప్రాంత అభ్యర్థులకు వంద శాతం రిజర్వేషన్ కల్పించి గిరిజన ప్రాంత నిరుద్యోగ ఉపాధ్యాయులుకు న్యాయం చేయాలని పాడేరుకు చెందిన కిల్లు వెంకట రమేశ్ నాయుడు విజ్ఞప్తి చేశారు.

## శెట్టిపాలెం, ఇటిక్యాల గ్రామాల్లో మూఢనమ్మకాలపై అవగాహన.. హెల్త్ టీం సూచనలు



మిర్యాలగూడ అక్టోబర్ 18 (నిజం న్యూస్)

వేములపల్లి మండలం శెట్టిపాలెం మరియు ఇటిక్యాల గ్రామాల్లో ఇటీవల జరిగిన మరణాలపై మూఢనమ్మకాలు నెలకొన్న నేపథ్యంలో, గ్రామస్తులు ఒకరోజు గ్రామాన్ని ఖాళీ చేసి వెళ్లడం జరిగింది. ఈ ఘటనపై డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ వి. సత్యనారాయణ రెడ్డి మరియు హెల్త్ టీం 2024 అక్టోబర్ 18న గ్రామాలను సందర్శించారు. గ్రామస్థులు, స్కూల్ విద్యార్థులకు ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి గారు మాట్లాడుతూ, గ్రామంలో జరిగిన మరణాలు యాదృచికమని, ఎటువంటి మూఢనమ్మకాల వల్ల వాటిని అర్థం చేసుకోవద్దని సూచించారు. కొన్ని మరణాలు ప్రమాదాల వల్ల జరిగితే, మరికొన్ని దీర్ఘకాలిక వ్యాధులు అయిన క్యాన్సర్, గుండె జబ్బుల వలన జరిగాయని వివరించారు. రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించి, క్రమం తప్పకుండా చికిత్స చేయడం ద్వారా నియంత్రించవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేములపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పబ్లిక్ హెల్త్ నర్స్ భాగ్యలక్ష్మి, సూపర్‌వైసర్ శాంతమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ అరుణ, ఏఎన్ఎం జయమ్మ, ఆశా వర్కర్లు ఝాన్సీ, నాగమ్మ, శైలజలు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు తిరుపతి గారు మరియు విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గురునానక్ ఇంజినీరింగ్ కాలేజీ బీ కేటగిరి సీట్ల అవకతవకలు -సమగ్ర విచారణకు బీసీ నేత లింగం గౌడ్ డిమాండ్




మిర్యాలగూడ అక్టోబర్ 18 (నిజం న్యూస్)

గురునానక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కాలేజీలో బీ కేటగిరి (యాజమాన్య కోటా) సీట్లలో అవకతవకలు జరిగినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆరోపించారు. ఉన్నత విద్యా మండలి నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నారని, కన్వీనర్ ఫీజు కంటే సుమారు ఆరు లక్షల నుంచి ఎనిమిది లక్షల వరకు ఫీజులు వసూలు చేసినట్లు తెలిపారు.లింగంగౌడ్ మాట్లాడుతూ, ఈ కాలేజీలో ఎప్ సెట్ ర్యాంక్, ఇంటర్ మార్కుల శాతం ఆధారంగా సీట్లు నింపాల్సి ఉండగా, అవేమీ పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా అడ్మిషన్లు జరిగినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యల వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. గురునానక్ ఇన్స్టిట్యూట్‌పై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు పాటించకపోతే ర్యాటిఫికేషన్ ఆపాలని ఉన్నత విద్యా మండలి కార్యదర్శి రాం వెంకటేశ్ గారికి ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్వి రాష్ట్ర నాయకులు రవి కిరణ్ కూడా పాల్గొన్నారు.

## కొనసాగుతున్న భూ సర్వే ను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్.



తిరుమలగిరి (సాగర్) అక్టోబర్ 18 (నిజం న్యూస్) :-

తిరుమలగిరి మండలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలపై పైలెట్ ప్రాజెక్ట్ ఎంపిక చేసిన భాగంగా నేతాపురం గ్రామ శివారులో గట్టుమీద తండా, ఎల్లాపురం గ్రామ శివారులో సుంకిశాల తండా లో కొనసాగుతున్న భూ సర్వేను నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు గ్రామాలు గతంలో నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం లో భాగంగా ముంపు గ్రామాలను అన్నారు. ఈ గ్రామాలలో రైతులకు1975లో ఢీ ఫారమ్స్ ఇచ్చారని కూడా అన్నారు. వాటి ద్వారా రైతులు కాస్తు కబ్జాలో ఉన్న ప్రకారంగా ఎంజాయ్మెంట్ సర్వే చేయాలని సర్వేయర్ లకు సూచించారు. అదేవిధంగా గట్టుమీద తండా గిరిజన రైతులకు 223 ఎకరాలు, సుంకిశాల తండా రైతులకు 190ఎకరాలు డి ఫామ్ పట్టాలు ఇచ్చారనిన్నారు.పైలెట్ ప్రాజెక్టులో భాగంగా అన్ని గ్రామ శివారులో పెండింగ్ లో ఉన్న సర్వే నెంబర్లు కూడా త్వరలోనే సర్వే చేయాలన్నారు. ఫారెస్ట్ భూములకు వాటి హద్దులు ప్రకారంగా జాయింట్ అటవీ, రెవెన్యూ సర్వే కూడా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం ల్యాండ్ రికార్డ్ ఈ డి శ్రీనివాస్,%ణ×% రమణయ్య,రమాకాంత్ రెడ్డి, శ్రీను, %=×% సందీప్, కృష్ణయ్య, సర్వేయర్ విజయ్, లక్ష్మణ్, ఖదీర్, స్వప్న,వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ యువ నాయకులు మేరావత్ మునినాయక్, బద్రి నాయక్, రామకృష్ణ నాయక్, శంకర్ నాయక్, సేవా నాయక్, జబ్బార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## భాషా పండితులకు న్యాయం చేయాలని పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కు బీసీ నేత లింగంగౌడ్ విజ్ఞప్తి



మిర్యాలగూడ అక్టోబర్ 18 (నిజం న్యూస్)

భాషా పండితులకు టెట్లో అన్యాయం జరుగుతుందని వారికి ప్రత్యేకంగా పేపర్ త్రీ పెట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో నాంపల్లి లోని గాంధీ భవన్ లో టిపిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జాజుల మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేస్తున్న విధంగా భాషా పండితులకు ప్రత్యేకంగా పేపర్ త్రీ పెట్టి, మన రాష్ట్రంలో కూడా వారికి టెట్లో న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ రవీందర్, నరేష్, రమేశ్, కిరణ్, వెంకటేశ్, ప్రియ, సునీత, దివ్య, జ్యోతి, మమత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా టాప్.. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి..!

- ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే తక్కువకు రైతులు ధాన్యాన్ని అమ్మాల్సిన అవసరం లేదు.
- రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నది.
- రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే తమ ధ్యేయం.
- మిర్యాలగూడ ప్రాంతంలో కొనుగోలు కేంద్రాలకు ఇంకా ధాన్యం రాలేదు- జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి స్వస్తికరణ



మిర్యాలగూడ, అక్టోబర్ 18 (నిజం న్యూస్)

రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నల్గొండ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు.శుక్రవారం అయన మిర్యాలగూడ పట్టణం సమీపంలోని అవంతిపురం మార్కెట్ యార్డ్ వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అత్యధికంగా నల్గొండ జిల్లాలో దాన్యం సేకరణ జరుగుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా (375)కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కు చర్యలు తీసుకొని ఇప్పటివరకు (185 )కేంద్రాలను ప్రారంభించామని, 1,2 రోజుల్లో తక్కినవి ప్రారంభిస్తామని తెలిపారు.

గత సంవత్సరం వానకాలం ధాన్యంకొనుగోలుకు అక్టోబర్ 18 న మొదటి దాన్యంకొనుగోలు కేంద్రం ప్రారంభించగా, ఈసంవత్సరం అక్టోబర్ 5 ననే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని,ప్రత్యేకించి మిర్యాలగూడ ప్రాంతంలో( 74)కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని,రైతులు ఎలాంటి ఇబ్బంది పడకూడదు అన్న ఉద్దేశంతో సాధ్యమైనంతవరకు ప్రతి గ్రామానికి ఒక కొనుగోలు సెంటర్ చొప్పున ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ధాన్యం పండించిన రైతులు ఎట్టి పరిస్థితులలో తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్మాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గ్రేడ్ -ఏ కు క్వింటాలుకు 2,320 /-రూపాయలు ,సాధారణ రకానికి 2300/- రూపాయలు పొందవచ్చని, అంతేగాక సన్నధాన్యానికి అదనంగా 500/- రూపాయల బోనస్ పొందవచ్చు అని ఆయన పునరుద్ధరించారు.

రైతులు ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుకూలంగా తీసుకురావాలని, తేమ 17% కన్నా తక్కువగా ఉండాలని,మట్టి పెల్లలు, రాళ్లు ఒక శాతం దాటవద్దని, తాలు మూడు శాతం దాటకూడదని, రంగు మారిన ధాన్యం ,మొలకెత్తినది 5 శాతం దాటకూడదని తెలిపారు.

ఒకవేళ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కన్నా మిల్లర్ల వద్ద ఎక్కువ ధరకు దాన్యం కొంటె అక్కడ అమ్ముకున్నా ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బంది లేదని, అయితే ధాన్యం విషయంలో రైతులకు ఏవైనా ఇబ్బందులు ఏర్పడిన,లేదా సందేహాలను తలెత్తిన ప్రభుత్వ అధికారులను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.దీని కోసం ప్రత్యేకంగా నల్గొండలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని 9963407064 నెంబర్ కు ఫోన్ చేసి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరిస్తామని ఆయన వెల్లడించారు. ప్రత్యేకించి మిర్యాలగూడ ప్రాంతంలో కొనుగోలు కేంద్రాలకు ఇంకా ధాన్యం రాలేదని, దీపావళికి ధాన్యం వస్తుందని, అయినప్పటికీ తాము ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందే ప్రారంభించి ధాన్యం కొనేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ వెల్లడించారు.

## యువనేత రామేశ్వర్ గౌడ్ కలిసిన ఉదయ్ కిరణ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 18(నిజం చెపుతాం)

సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ళ పద్మారావు గౌడ్ తనయుడు యువ నాయకులు తీగుళ్ళ రామేశ్వర్ గౌడ్ ను తన నివాసంలో శుక్రవారం నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ సుదగాని ఉదయ్ కిరణ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం వారిద్దరూ పలు అంశాలపై ఆత్మీయంగా మాట్లాడుకోవడం జరిగింది.

## మునుగోడులో గ్రామీణ రోడ్లకు మహర్దశ: మండల పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు



మునుగోడు అక్టోబర్ 18 (నిజం న్యూస్): మునుగోడు పట్టణ కేంద్రంలో కోటి రూపాయలతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రోడ్లు మంజూరు చేయించడం పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు వర్షం వ్యక్తం చేశారు. 50 లక్షల రూపాయలతో చండూరు రోడ్డు నుండి దుబాకాల్వ రోడ్డు వరకు 50 లక్షల రూపాయలతో. చండూరు కస్తూర్బా పాఠశాల నుండి బుడగ జంగాల కాలనీ వరకు రోడ్లు మంజూరయ్యాయని తెలిపారు.

## హైదరాబాద్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) కార్యాలయంలో నల్లగొండ జర్నలిస్టుల స్థలాల కోసం చర్చ - మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి సానుకూల నిర్ణయంపై హామీ



మిర్యాలగూడ అక్టోబర్ 18 (నిజం న్యూస్)

హైదరాబాద్‌లోని టీయూడబ్ల్యూజే (ఐజేయు) కార్యాలయంలో 2024 అక్టోబర్ 18న సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారికి నల్లగొండ జిల్లాలోని వివిధ మండలాలలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు నివాస స్థలాలు ఇప్పించాలని, టీయూడబ్ల్యూజే (ఐజేయు) నల్లగొండ అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి హైదరాబాదు నుండి అక్రిడేషన్ కార్డులు కలిగిన చిన్న పత్రికల జర్నలిస్టుల జాబితాను రూపొందించి అందజేశారు.ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ, త్వరలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సానుకూల నిర్ణయం వెలువడగలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు విరహతలి, ప్రధాన కార్యదర్శి రామనారాయణ, చిన్న పత్రికల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పై అన్ని చర్యలు సిద్ధం చేశాము... ఎమ్మెల్యే- బి ఎల్ ఆర్



మిర్యాలగూడ అక్టోబర్ 18 (నిజం న్యూస్)

ఈరోజు మిర్యాలగూడ మండలం అవంతిపురం మార్కెట్ యార్డ్ నందు నూతన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మరియు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా ఇప్పటికే అన్ని రకాల చర్యలు తీసుకున్నాం అని అన్నారు.. ధాన్యం కొనుగోలు విషయంలో ఎవ్వరూ కూడా అస్యత ప్రచారాలు నమ్మవద్దు.. అసత్య ప్రచారాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.. అలాగే నిబంధనలు ప్రకారం ధాన్యం తీసుకువచ్చి ప్రతీ రైతు మద్దతు ధర పొందవచ్చు అని అన్నారు .. అలాగే సన్న ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తాం ... ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయిచర్ ధాన్యానికి 2320 %=ూ%ధర తో కలిపి 500 రూపాయల బోనస్ కలిపి 2830 %=ూ% ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుంది అని అన్నారు..రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదు అని ప్రతిఒక్క రైతుకు తెలియజేస్తున్నామని అన్నారు.. అనంతరం జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ .. ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేక కాల్ సెంటర్ ను ఏర్పాటు చేశాం..ధాన్యం కొనుగులు పై సీఎం, మంత్రులు నిత్యం సమీక్ష చేస్తున్నారు..చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు..జిల్లాలో ధాన్యం కొనుగోలు కోసం 156 కేంద్రాలను ఏర్పాటు చేశాం..అవసరం అనుకుంటే మరికొన్ని కేంద్రాలను ఏర్పాటు చేస్తాం అని అన్నారు.. కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## దామరచర్లలో అకాల మరణాలపై సిద్దు యువసేన సంతాపం - బి ఎల్ ఆర్ బ్రదర్స్ నివాళులు



మిర్యాలగూడ అక్టోబర్ 18 (నిజం న్యూస్)

దామరచర్ల మండలం దిలావర్ పూర్ గ్రామానికి చెందిన అసిఫ్ గారు అనారోగ్యం తో మృతి చెందారు. ఈ ఘటనపై సంతాపం తెలియజేసిన సిద్దు యువసేన మిర్యాలగూడ, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించారు. సిద్దు నాయక్ నేతృత్వంలో జరగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొని, వారి కుటుంబాన్ని ఓదార్చారు.ఇక అదే మండలం ఎల్.బి తండాకు చెందిన లావురి బాలాజీ నాయక్ గారు అకాల మరణం చెందడం జరిగింది. సిద్దు యువసేన మిర్యాలగూడ తరపున, బాలాజీ నాయక్ గారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిద్దు నాయక్, కాంగ్రెస్ నేతలు బిఎల్ఆర్ బ్రదర్స్ తో కలిసి, కుటుంబ సభ్యులను పరామర్శించి, సానుభూతిని తెలియజేశారు.ఈ రెండు కార్యక్రమాల్లోనూ సిద్దు నాయక్, అక్కడి, బాధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని అందిస్తూ, వారిని ఓదార్చారు.

## మిర్యాల వజ్రమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన నల్లమోతు సాంబశివరావు



మాడుగుల పల్లి అక్టోబర్ 18 (నిజం న్యూస్)

ఈరోజు మాడుగులపల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామ వాస్తవ్యులు మాడుగులపల్లి మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు మిర్యాల మధుసూదన్ తల్లి దశదినకర్మ ఆగా మహబూబ్ అలీ ఫంక్షన్ హాల్ లో వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు.. ఈ దశదినకర్మ కి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సోదరుడైన నల్లమోతు సాంబశివరావు గారు పాల్గొని మిర్యాల వజ్రమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు..వారి వెంట మాజీ జడ్పీ కో ఆప్షన్ మెంబర్ఎం.డి. మోషన్ అలీ, మాడుగులపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, జేరిపోతుల రాములు గౌడ్, కర్ర ఇంద్రారెడ్డి, పోరెడ్డి కోటిరెడ్డి, వెంకటా చారి, మారుతి వెంకట్ రెడ్డి, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, కట్ట మల్లేష్ గౌడ్, గౌరు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..

# సుమారు 25 రోజులుగా కొనసాగుతున్న నీరు ప్రతీ చెరువు కాలువలను సందర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





- **ప్రతీ చెరువు కాలువ వద్ద జలయజ్ఞం పూజలు నిర్వహిస్తున్న రైతులు..**
- **మెయిన్ కెనాల్ నుండి గొలుసుకట్టు కాల్వలతో చెరువులను నింపేందుకు కృషి**
- **ఆలేరు నియోజకవర్గ ప్రాంత అన్ని గ్రామాల చెరువులు నీటితో నింపాలి..**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 18(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో సుమారు 25 రోజుల నుండి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రతి చెరువు ప్రతి ప్రాజెక్టు ప్రతి కాలువ తిరుగుతూ జలయజ్ఞం కొనసాగిస్తున్నారు. తుర్కపల్లి మండల పరిధిలో గల గంధమల్ల నుండి ప్రారంభమైన ఈ జలయజ్ఞం కార్యక్రమం సుమారు 25 రోజులు పాటుగా ఆలేరు నియోజకవర్గం నలుమూలల నీరు ప్రవహించేందుకు కృషి చేశారు. ఈ సందర్భంలోనే శుక్రవారం రోజు యాదగిరిగుట్ట మండల పరిధిలోని జంగంపల్లి, దాతరపల్లి గ్రామాల వద్ద కాల్వలను సందర్శించారు. జంగంపల్లి వద్ద డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ఏర్పాటు చేయడంతో దాతర పల్లి,రాళ్లజనగం, గొల్లగుడిసెలు,యాదగిరిగుట్ట,వంగపల్లి,చొల్లేరు,మహబూబ్ పేట గ్రామం నుండి మోటకొండూరు మండల బిక్కెరు వాగు వరకు ఈ నీటిని పంపించేందుకు ఆలోచన చేస్తూ..అదేవిధంగా తుర్కపల్లి మండల పరిధిలోని సంగ్య తాండ,తోకచేరువుకి నీటిని పంపే పైప్ లైన్ ని సందర్శించారు. అనంతరం మల్కాపూర్ గ్రామ శివారులో కాల్వ వద్ద డిస్ట్రిబ్యూషన్ పాయింట్ ఏర్పాటు చేయడంతో మల్కాపూర్, ఇప్పటికే నిండిన తోకచెరువు నుండి మల్లాపూర్, సైదాపూర్, మాసాయిపేట,మైలార్ గూడెం,రామాజీపేట, తాళ్ల గూడెం,వరకు

అధికారులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో మ్యాపును పరిశీలిస్తూ..చెరువులు నింపేందుకు కృషి చేస్తున్నారు, ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గం మండల ప్రాంత గ్రామీణ రైతులందరూ మాట్లాడుతూ...గత ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా చేయలేని పనిని ఎనిమిది నెలల్లోనే ఆలేరు నియోజకవర్గ ప్రాంత కాలువల ద్వారా నీటిని విడుదల చేసిన ఆలేరు ముద్దు బిడ్డ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తాం



ఆలేరు అక్టోబర్ 18 (నిజం చెపుతాం)

రాష్ట్రంలో ఉన్న విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలకు పిలుపునిస్తామని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యూ రెండు రాష్ట్ర కమిటీల ప్రధాన కార్యదర్శులు ఎస్.వి. శ్రీకాంత్,నాగరాజులు అన్నారు.పి.డి.ఎస్.యూ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలేరు బస్టాండ్ నుండి దినేష్ గార్డెన్స్ వరకూ విద్యార్థులతో భారీ ర్యాలీ తీసి,అనంతరం పి.డి.ఎస్.యూ.జిల్లా అధ్యక్షులు ఆర్.ఉదయ్, మామిడాల ప్రవీణ్ ల అధ్యక్షతన అర్థ శతాబ్దోత్సవపు సభ నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మరియు నాగరాజులు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో జార్జిరెడ్డి స్థాపించిన పి.డి.ఎస్.యూ జంపాల చంద్రశేఖర ప్రసాద్,రంగవల్లి,మారోజు వీరన్న,కొలనుపాక ప్రాంతానికి చెందిన కోలా శంకర్ లాంటి ఎందరో అమరవీరుల త్యాగాలతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల సమస్యల కోసం కొట్లాడుతూ,ఎన్నో అక్రమ నిర్బంధాలను కేసులను భరిస్తూ ప్రభుత్వాలను ఎదురిస్తూ విద్యార్థులకు అండగా నిలిచిందనీ,సొంత రాష్టం తెచ్చుకున్నా విద్యార్థుల జీవితాలు మాత్రం మారలేదని,10ఏళ్ల బి.ఆర్.ఎస్. ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేస్తే, మేం న్యాయం చేస్తాం,విద్యార్థుల అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 10 నెలలు గడుస్తున్నా విద్యార్థులను పట్టిచ్చుకోవడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శులు ఆర్.జనార్దన్,ఎం.భిక్షపతి,పూర్వ అధ్యక్ష కార్యదర్శులు గడ్డంనాగరాజు,బేజాడి కుమార్ ,సహదేవ్,తొలితరం పి.డి.ఎస్.యూ నాయకులు పూల నాగయ్య,కడకంచి కిష్టయ్య,మంద సోమరాజు,గడ్డం సిద్ధులు,ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, ఇ.కుమార్,పడాల శివ,కుమారస్వామి, బాలకృష్ణ,ఎం. మహేష్,ఆకుల కృష్ణ,మురళి,పరమేష్,ఇక్కిరి బీరయ్య,స్వేచ్ఛ, మధు,బర్మా బాబు,సిద్ధులు, సిహెచ్ రాజయ్య,నేరేడు స్వామి,మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డకు పుస్తె మట్టెలు అందజేత



ఆలేరు అక్టోబర్ 18 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలము చిన్న కందుకూరు గ్రామనికి చెందిన భీమగోని పోషయ్య గౌడ్ కూతురు భార్గవికి పుస్తె మట్టెలు అందజేత.పేదింటి అమ్మాయి అయినా భార్గవి తల్లీ హేమలత గత కొద్ది సంవత్సరాల క్రితం పరమపదించారు.విషయం తెలుసుకున్న శ్రీ నూతన గౌడ సంఘం రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మామిడి రామకృష్ణ గౌడ్,ప్రధాన కార్యదర్శి బత్తుల రవీందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మిట్టపల్లి విజయ్ గౌడ్, ఉపాధ్యక్షులు మోరిగాడి ఉపేందర్ గౌడ్,అధికార ప్రతినిధి కనకరాజ్ గౌడ్,ఆర్గనైజర్ చందర్ గౌడ్,యాదాద్రి జిల్లా అధ్యక్షులు వట్టిపల్లి రాజు గౌడ్ గార్లు దాతల సహకారంతో పెళ్లి కూతురు మేనమామ గందమల్ల రాజు గౌడ్ కు హనుమాన్ దేవాలయంలో అందజేశారు.పేదింటి ఆడబిడ్డ భార్గవి కి బంగారు పుస్తె మట్టెలు అందజేయడం సంతోషించదగ్గ విషయమని ప్రతి పేదింటి ఆడబిడ్డకి మా శ్రీ నూతన గౌడ సంఘం తరుపున బంగారు పుస్తె మట్టెలు అందజేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## కొలనుపాక గౌడ సంఘం అధ్యక్షులుగా మాస పేట రాజు ఎన్నిక



ఆలేరు అక్టోబర్ 18 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గౌడ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. వెలుతున్న కమిటీ అధ్యక్షునిగా మాసాపేట రాజు గౌడ్,ఉపాధ్యక్షులుగా మడిపల్లి నర్సింలు గౌడ్,కోటగిరి కృష్ణ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా ఆరే అశోక్ గౌడ్,కోశాధికారిగా దూడల సాగర్ గౌడ్,కార్యవర్గ సభ్యులుగా మిట్టపల్లి సుభాష్ గౌడ్,భీమగోని సారయ్య గౌడ్,దూసరి గణేష్ గౌడ్,గడ్డం సందీప్ గౌడ్,మడిపల్లి శ్రీధర్ గౌడ్,నిడిగొండ కృష్ణ కాంత్ లను ఎన్నుకున్నారు

## మిర్యాలగూడ 27వ వార్డులో పిడుగుపాటుతో భారీ ఆస్తి నష్టం

15 ఇళ్ళు కూడా తీవ్ర నష్టానికి గురయ్యాయి

మిర్యాలగూడ అక్టోబర్ 18 (నిజం న్యూస్)మిర్యాలగూడలోని 27వ వార్డులో ఈరోజు సాయంత్రం బోల లక్ష్మీనారాయణ గారి ఇంటిపై పిడుగు పడింది. దాని ప్రభావంతో ఇంట్లో ఉన్న ఎలక్ట్రికల్ ఉపకరణాలు పూర్తిగా కాలిపోయి, ఇల్లు చాలా వరకు ధ్వంసమైంది. ఈ ఘటనతో ఆస్తి నష్టం తీవ్రంగా జరిగింది. అంతేకాక, చుట్టుపక్కల ఉన్న 15 ఇళ్లలో కూడా ఎలక్ట్రికల్ ఉపకరణాలు, టీవీలు, ఫ్రిజ్లు, కూలర్లు అన్నీ కాలిపోయాయి.వారి ఇళ్లల్లో తీవ్రంగా నష్టపోయిన ప్రజలు, ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని, బాధితులకు నష్టపరిహారం అందించాలని కోరుకుంటున్నారు. అధికారులు ఈ నష్టాన్ని అంచనా వేసి పిడుగుపాటుతో జరిగిన నష్టానికి తగిన పరిహారం చెల్లించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఈ ఘోర ప్రమాదంపై ప్రభుత్వం త్వరితగతిన స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 18(నిజం చెపుతాం)

భువనగిరి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు భువనగిరి పట్టణ కేంద్రంలోని పారిశుద్ధ కార్మికులను శానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ గారు కార్మికులను నాలుగు సార్లు పంచు కొట్టాలని బెదిరిస్తున్నారు, సానిటేషన్ ఇన్స్పెక్టర్ ఐదు సంవత్సరాల నుండి భువనగిరి మున్సిపాలిటీలో ఉంటూ ఇక్కడి నుంచి ట్రాన్స్ఫర్ కాకుండా ఇక్కడే ఉంటూ కార్మికులను బెదిరిస్తున్నారు,కార్మికులు ఉదయం 5 గంటల నుండి కష్టపడి పని చేస్తుంటే అధికారులు జవాన్లు శానిటేషన్ ఇన్స్పెక్టర్లు నాలుగు సార్లు హాజరు ఇవ్వాలని ఇబ్బంది పెట్టడం జరుగుతుంది కార్మికులంతా ఏకమై ఉదయం 5 గంటల నుంచి ఒంటిగంట వరకు పనిచేస్తామని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినారు మరియు నూనెలు సేఫ్టీలు షూలు ఇవ్వకుండా ఇస్తున్నట్లుగా ఫోటో కొట్టి మళ్ళీ రిటర్న్ తీసుకోవడం జరుగుతుంది కార్మికులు మురికికాలువలను శుద్ధిచేసి ఎలాంటి రోగాలు రాకుండా సేఫ్టీ అని షూలు కొబ్బరి నూనెలు ఇవ్వడం జరుగుతుంది సంవత్సరాల తరబడి ఇవ్వకుండా వాటిని అధికారులు కాజేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం మంజూరు చేస్తున్న వెంటనే ఇవ్వాలని సిఐటియు కోరుతున్నది అదేవిధంగా 2011లో 2012లో కాంట్రాక్ట్ లో ఉన్న పీఎఫ్ డబ్బులను ఇంతవరకు ఇప్పించకుండా అధికారులు కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం వహిస్తున్నారు.ఇదేవిధంగా కార్మికులపై కక్ష సాధింపు కొనసాగిస్తే మెరుపు సమ్మెకు పిలుపునివ్వవలసి వస్తుంది యూనియన్ అధ్యక్షులు మాయ కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో బట్టు కొండయ్య,మంజుల, శాంతమ్మ,సత్యమ్మ,బాల్ నరసింహ,రాజలింగం, శంకర్,యాదమ్మ, పారిశుద్ధ కార్మికులంతా పాల్గొన్నారు.

## ద కంట్రీసైడ్ పోర్ట్రైట్ సినిమా డెమో ప్రదర్శన

– నీలం నరేష్ నటన ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది

వలిగొండ అక్టోబర్ 18 (నిజం చెపుతాం)

హైదరాబాదులోని రవీంద్ర భారతి రెండో అంతస్తు పైడి జయరాజ్ ప్రివ్యూ థియేటర్ లో శుక్రవారం సాయంత్రం "ద కంట్రీసైడ్ పోర్ట్రైట్" తెలుగు సినిమా డెమో ఫిల్మ్ ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా నటుడు మండలంలోని గోపరాజుపల్లి గ్రామ నివాసి నీలం నరేష్ మాట్లాడుతూ నన్ను, మా చిత్ర టీమ్ ను ఆశీర్వదించినందుకు అతిథులందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సినిమా నిరుద్యోగం వల్ల పేదరికం ఏర్పడితే పేదరికం వల్ల దొంగతనం జరుగుతాయనే నిజ జీవితంలో జరిగిన సంఘటన ఆధారంగా దర్శకుడు సందీప్ జెండా ఈ సినిమాను అద్భుతంగా తీయడం జరిగిందని అన్నారు. ఈ చిత్రంలోని నటీనటులందరినీ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, నటులు మైమ్ మధు,అంజి వల్లమాన్, దర్శకులు అజయ్ మకెనేపల్లి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మిర్యాలగూడ అక్టోబర్ 18 (నిజం న్యూస్)

మిర్యాలగూడలో ఎం సి కోటిరెడ్డి గారి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విజయ్ సింహ రెడ్డి, నాగార్జున చారి, వజ్రం, సర్పంచులు, ఎంపీటీసీలు, అలాగే పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఎం సి కోటిరెడ్డి గారు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు అందజేసి వారికి ఆర్థికంగా కొంత ఊరట కలిగించడం సంతోషకరమైన విషయమని అన్నారు. ముఖ్యంగా ఈ చెక్కులు బాధితులకు సహాయపడటంలో ముఖ్య పాత్ర వహిస్తాయని, ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## అనుమతి లేకుండా నిర్మించిన ఇంటి నిర్మాణమును మున్సిపల్ అధికారులు కూల్చివేయుట ఖాయం



భువనగిరి మున్సిపల్ కమిషనర్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 18(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక తాత నగర్,ఇండియన్ గ్యాస్ కార్యాలయము వద్ద సర్వే నం.1065/%ూ%, ప్లాట్ నం.15/1లో విస్తీర్ణం 216 గజాలలో భవన నిర్మాణ అనుమతులు పొందకుండా ఇల్లు నిర్మాణం చేసినటువంటి నక్కల పద్మావతి భర్త ఆంజనేయులు ఎలాంటి అనుమతులు లేని కట్టడాలను కూల్చివేసుకొనుటకు గాను నోటీసులు మరియు స్పీకింగ్ ఆర్డర్ జారీ చేసిన వాటికి స్పందించనందకు గాను సదరు ఇంటి నిర్మాణమును మున్సిపల్ అధికారులు, పురపాలక సంఘ సిబ్బందిచే కూల్చివేయడం జరిగినదని భువనగిరి మున్సిపల్ కమిషనర్ గారు పత్రిక ముఖంగా తెలిపినారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ కూడా భవన నిర్మాత అనుమతులు పొందకుండా ఎటువంటి నిర్మాణాలు చేయకూడదని, భవన నిర్మాణం పొందిన పిదపనే నిర్మాణాలు చేసుకోవాలని తెలిపారు.

## కేసులపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై ఏది

బుల్డోజర్ ప్రభుత్వంపై త్వరలో ప్రజలు తిరుగుబాటు

డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

రాజాపేట,అక్టోబర్ 18(నిజంచెపుతాం)



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్నా ఎన్నికల మేనిఫెస్టో అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతూ,రైతులను మోసం చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్నారని,డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి విమర్శించారు.రాజపేటలో మాజీ జెడ్పిటిసి సభ్యులు చామకూర గోపాల్ గౌడ్ కూతురి నిశ్చితార్థ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రతినిధులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలపై రైతులపై మహిళలపై కపట ప్రేమలు చూపుతూ ఎన్నికల హామీలు నెరవేర్చకుండా పది నెలలపాటు సమయాన్ని వృధా చేశాడని రేవంత్ రెడ్డిని విమర్శించారు. హైడ్రా పేరుతో అరాచకం చేస్తున్నారని మండిపడ్డారు. బతుకమ్మ చీరల పంపిణీ, ఆడపడుచు వివాహానికి తులం బంగారం,పెన్షన్ పెంపు,రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ ,రైతుబంధు లాంటి పథకాలు ఏవి అమలు కావడం లేవని కేవలం మాటలకే పరిమితమైనాయని అన్నారు. మరో 22 లక్షల మంది రైతులకు 16 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేయకుండా కుంటి సాకులు చెబుతూ రైతులను నిండా ముంచాడని సీఎం రేవంత్ రెడ్డి పై ఘాటుగా విమర్శించారు. ప్రజల పాలన కాదని ప్రజా వంచన పాలనని మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలు అయిందని అందుకు రేవంత్ రెడ్డి విధానాలే కారణమన్నారు. తన గురువు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ అమరావతికి రియల్ ఎస్టేట్ వ్యాపారం తరలిపోయే విధంగా రేవంత్ రెడ్డి విధానాలు ఉన్నాయన్నారు. పది నెలల కాలంలోనే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఈసడించుకుంటున్నారని ఇంత తక్కువ కాలంలో గతంలో ఏ ప్రభుత్వంపై కూడా ప్రజల నుండి వ్యతిరేకత రాలేదని గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజలను వంచన చేస్తున్న రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, సంధిలా భాస్కర్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, చింతల పూరి వెంకట్ రామ్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి బెడిదే వీరేశం, బొంగోని ఉప్పలయ్య, గుంటి కృష్ణ, గుర్రం నరసింహులు, రామిండ్ల నరేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా యూట్యూబ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ముత్యాల బాలకృష్ణ ఎంపిక పట్ల హర్షం

తుంగతుర్తి ప్రతినిధి,అక్టోబర్18 నిజం చెపుతాం



తెలంగాణ రాష్ట్ర యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం మండలం లోని అర్వపల్లి గ్రామానికి చెందిన ముత్యాల బాలకృష్ణ( ఎన్.బి.కె న్యూస్ ఛానల్ సీఈఓ)ను తెలంగాణ రాష్ట్ర యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడెం మధు గౌడ్ అధికారికంగా శుక్రవారం రోజున నియమించటం జరిగింది. నూతనంగా నియమించబడిన ముత్యాల బాలకృష్ణ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ త్వరలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న యూట్యూబ్ న్యూస్ చానల్స్ యాజమాన్యాల కమిటీనీ యాభై మందితో వెయ్యటం జరుగుద్ది అని,అదే విధంగా నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు టైగర్ పురం సంతోష్ కుమార్ ,టైగర్ అలీ నవాబ్ ,గూడెం మధు గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు రెంటాల కరుణ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీనితో సూర్యాపేట జిల్లా యూత్ యాజమాన్యం తోటి జర్నలిస్టు మిత్రులు వివిధ పార్టీ నాయకులు బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

## నల్గొండ వరంగల్ ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం



పి.ఆర్.టియు .మండల శాఖ అధ్యక్షులు ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల అక్టోబర్ 18 (నిజం చెపుతాం న్యూస్):

పి. ఆర్ .టియు. నేరేడుచర్ల మండల శాఖ ఆధ్వర్యంలో నేరేడుచర్ల లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో మండల శాఖ అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గురుకుల ప్రిన్సిపాల్ పి శ్రీనివాసులు అధ్యక్షతన ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ఈరోజు ఉదయం 8 గంటలకు గురుకుల పాఠశాల యందు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పి. ఆర్ .టియు. మండల శాఖ అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పిఆర్టియు శాఖ పెద్ద సంఘం కావున మీ సర్వీస్ సమస్యలను సాధించడంలో సంఘం కృషి చేస్తుందని తెలియజేశారు మాజీ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో మీకున్న సమస్యలలో ముఖ్యమైనవి టైమింగ్స్ మార్చుట కేర్ టేకర్ను నియమించడం పర్మినెంట్ వార్డెన్స్ ఏర్పాటు హెల్త్ కార్డ్స్ సమస్యలను పరిష్కరించుటకు రాష్ట్ర సంఘం కృషి చేస్తుందని సమస్యలు మా దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపల్ శ్రీనివాస్ ని ఉపాధ్యాయులు అందర్నీ సమావేశపరిచి వారికి ఎమ్మెల్సీ ఓటు ఎన్రోల్మెంట్ గురించి అవగాహన చేయనైనది గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పి శ్రీనివాసులు మాట్లాడుతూ పిఆర్టియు సంఘం ఎల్లప్పుడూ ఉపాధ్యాయ సమస్యల్ని పరిష్కరిస్తుందని మాకు వారి పట్ల విశ్వాసం ఉందని కచ్చితంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మనమందరం పి .ఆర్. టియు. అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి కి సంపూర్ణమైన మద్దతు ఇవ్వాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి



నేరేడుచర్లఅక్టోబర్ 18 (నిజం చెపుతాం న్యూస్):

ఈనెల 28 న హైదరాబాదులోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరగనున్న బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడువిజ్ఞప్తి చేశారు. నేరేడుచర్ల సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో బీ.సీ .హక్కుల సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ద%శీ%తాల రాంబాబు, ఎ.ఐ. వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను తో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ ను గత ప్రభుత్వం 25 శాతానికి కుదించిందని, కాబట్టి ప్రస్తుత ప్రభుత్వం కుల గణన చేపడతామని ప్రకటించడం హర్షనీయం అని కులగణన చేపట్టి సాధ్యమైనంత తొందరలో స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీల జనాభా శాతం ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని, అలాగే పెండింగ్లో ఉన్న బి ఫీజు రేయింబర్స్మెంట్లు తక్షణమే విడుదల చేయాలని తెలిపారు. ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బీసీ నేత నక్క బాల మల్లేష్ యాదవ్ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్ రాములు హాజరవుతున్నారని 28వ తేదీ 10 గంటలకు జరగబోయే సమావేశ0 విజయవంతంకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు.

## బోడల్ దిన్న గ్రామపంచాయతీలోపిడుగుపాటుకు 39 గొర్రెల మృతి.



నేరేడుచర్ల అక్టోబర్ 18 (నిజం చెబుతాం న్యూస్): రూరల్,

నేరేడుచర్ల మండలం బోడలదిన్న గ్రామంలో పిడుగు పడి 39 గొర్రెలు మృతి. బోడల్దిన్నలో వర్షం పడటం తో అదే సమయంలో పొలాల వద్ద గొర్రెలను మెపుతుండగా ఈ సంఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన

మల్లెపూల లింగయ్య,యాలకాని ఆంజనేయులు కు చెందిన 300గొర్రెలు ఉండగా అందులో 39 గొర్రెలుమృతి చెందినట్లు బాధితులు తెలిపారు .

## ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలికలెక్టర్ తేజస్ నంద లాల్



పెన్ పహాడ్ ప్రతినిధి అక్టోబర్ 18 నిజం చెపుతాం:

రైతులు ఐకెపి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ అన్నారు. మండలంలో అనాజిపురం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం వి వి కె ధనలక్ష్మి , అన్నమేరి , షరీఫా బేగం, ఆశ తో కలెక్టర్ ధాన్యం కేంద్రాన్ని ప్రారంభింపజేసి కలెక్టర్ మాట్లాడారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. కేంద్రాల్లో ఎలాంటి పొరపాట్లు జరిగిన సహించేది లేదని స్పష్టం చేశారు. రైతులు నాణ్యమైన ఆరబెట్టిన ధాన్యం తీసుకురావాలని మద్దతు ధర పొందాలని కోరారు. సన్న రకం దాన్యంపై ప్రభుత్వం 500 రూపాయలు బోనస్ చెల్లిస్తుందన్నారు. దొడ్డు రకాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు కావున రైతులు ఎటువంటి అపోహాలు పడవద్దు అని కలెక్టర్ సూచించారు. గ్రామము లో రైతులు సన్న రకాలు కాకుండా వెయ్యి పదులు రైతులు పండించినారని కలెక్టర్ దృష్టికి తీసుకుపోగా సన్న రకం దాన్యానికి కేంద్రం తో పాటు ,దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పి డి .వివి అప్పారావు, తాసిల్దార్ ధారావత్తు లాలు నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపిఎం అజయ్ నాయక్, ఏవో అనిల్ కుమార్, ఎం పి ఓ సంజీవ, ఆర్ ఐ రంజిత్ రెడ్డి, ఇన్చార్జి సిసి ఆశ, ఏ ఈ ఓ మురళి, పంచాయితీ కార్యదర్శి విద్యాసాగర్, దామోదర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, మట్టయ్య ,వెంకట నర్సు, గురవయ్య, సైదులు ,వెంకన్న, రామయ్య, రైతులు పాల్గొన్నారు...

## బ్యాక్టీరియా ఆకు ఎండు తేగులకి నివారణ చర్యలు చేపట్టాలి



పెన్ పహాడ్ అక్టోబర్ 18 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ మండల పరిధిలో ధర్మాపురం గ్రామంలో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు మరియు వరి పంటను సందర్శించడం జరిగింది. అలాగే వాతావరణ మార్పులు చోటుచేసుకుంటుండడంతో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు వ్యాపించే అవకాశం ఉంది. దీంతో దిగుబడులు తగ్గి రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. రైతులు చీడ, పీడల నివారణ చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు, అధికారులు సూచించారు.ప్రస్తుతం వరి పంట గింజ పాలుపోసుకునే మరియు గింజ గట్టిపడే దశలో ఉన్నది. ఎండు ఆకు తెగులు నివారణకు స్ట్రెప్టోమైసిన్ లేదా ప్లాంటమైసిన్ లేదా అగ్రోమైసిన్ 80 గ్రా/ఎకరానికి 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి. ఎండు ఆకు తెగులు వాతావరణంలో అధిక తేమ, అధిక వర్షాలు ఎక్కువ ఉండటం వలన ఉధృతి ఎక్కువగా గమనిస్తూ ఉంటాం. నత్రజని ఎరువులను మోతాదు తగ్గించే వాడుకోవాలని సూచించారు.సుడి దోమ నివారణకు ఆశించిన పంటను ఎండబెట్టి ఎకరానికి వేప నూనె 1 లీటరు మరియు పైమెట్రోజైన్ 120గ్రా/ఎకరం లేదా ఎతిప్రోల్ం పైమెట్రోజైన్ 170గ్రా/ఎకరం లేదా ట్రైఫ్లుమేజోపైరిం 94 మి.లీ/ఎకరానికి 200 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలి ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, కేవీకే శాస్త్రవేత్తలు ఏ కిరణ్, మృత్తిక శాస్త్రవేత్త, డి ఆదర్శ్, సస్య రక్షణ శాస్త్రవేత్త, మండల వ్యవసాయ వ్యవసాయ అధికారి బి.అనిల్ కుమార్ మరియు రైతులు బద్రు, కనకయ్య, నాగు, ప్రతాప్ రెడ్డి, సూర్యానారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## టీబీ నిర్ధారణ పరీక్షలు



పెన్ పహాడ్ అక్టోబర్ 18 నిజం చెపుతాం

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గాజుల మల్కాపురం సబ్ సెంటర్ గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన క్యాంపులో హెచ్ ఈ ఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. టీబీ రహిత సమాజం కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ క్యాంపులో అనుమానిత కేసులు 11 మందిని గుర్తించి వారి నుండి శాంపిల్ సేకరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రేమ్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ సైదమ్మ, సెకండ్ ఏఎన్ఎం సైదమ్మ ,ఎల్ టి లింగాల రాజు ,మరియు ఆశ వర్కర్లు శారద, రమణ, లలిత ల్యాబ్ టెక్నీషియన్ రాజు, హేల్త్ సూపర్ వైజర్ జానకమ్మ, ఏఎన్ఎం నాగలక్ష్మి, ప్రిన్సి, ఆశాలు ఇందిర, నాగలక్ష్మి, విజయ, రేణుక, గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## భారీగా రేషన్ బియ్యం పట్టివేత. .

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై.



పాలక వీడు అక్టోబర్ 18 (నిజం చెపుతాం న్యూస్):పాలకీడు మండల కేంద్రంలో గుడుగుంట్ల పాలెం, మూసివడ్డు సింగారం, ఎల్లాపురం గ్రామాల నుండి అక్రమంగా తరలిస్తున్న సుమారు 100 క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకొన్న పోలీసులు.రెండు ట్రాక్టర్లతో పాటు బియ్యాన్ని స్టేషన్ కు తరలించి విచారణ చేపట్టిన పాలకవీడు ఎస్సై పోలీసు బృందం కేసు నమోదు చేసి విచారణ చేపట్టారనీ సమావేశంలో తెలిపారు.

## సేద్యానికి సాధ్యం కానీ గుట్టలు రాళ్లు సేద్యమయ్యే భూమి వివరాల సర్వే



పెన్ పహాడ్ అక్టోబర్ 18 నిజం చెబుతాం:

సేద్యానికి సాధ్యం కానీ గుట్టలు రాళ్లు సేద్యమయ్యే భూమి వివరాల సర్వే గురువారం ధూపహాడ్ గ్రామంలో రెవెన్యూ అధికారులు సర్వే జరిపినారు నాడు అధికారంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వం 2018 - 2019 లో సమగ్ర సర్వే చేపట్టినప్పుడు పలు రకాల తప్పిదాలు జరిగినాయని రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాలలో తప్పిదాలు జరిగినాయని ఆరోపణలు ఉన్నాయి గురువారం ధూపహాడ్ గ్రామంలో 76వ సర్వే నెంబర్ లో సుమారుగా 1%వా%3 ఎకరాల భూమిని సర్వే చేయడం జరిగినది సేద్యములో ఉన్న భూమి ఎంత రాళు గుట్టలుగా ఉన్న భూమి ఎంత అధికారుల సర్వేల తేలనున్నది వీరికి పట్టా పాస్ పుస్తకాలు ఏ ఆధారాలతో పట్టా చేయడం జరిగినది ఈ సర్వేలో తేలెనున్నది ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అజీజ యూనిసా, సర్వేర్ భాస్కర్, పలువురు రైతులు పాల్గొన్నారు..

## పాశం నరసయ్య పార్థిక దేహానికి నివాళు లర్పించిన నాయకులు



హుజూర్ నగర్ అక్టోబర్ 18 నిజం చెపుతాం

ఐ ఎన్ టి యు సి హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు తండ్రి కామ్రేడ్ పాశం నరసయ్య నా అనారోగ్యంతో తుది శ్వాస గుడిశారు గనుక ఘన నివాళులు అర్పిస్తూ ఉన్నవారు మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య మాజీ సర్పంచ్ గొట్టే రామయ్య కౌన్సిలర్ గంగరాజు చిట్యాల అమర్నాథ్ రెడ్డి మేళ్లచెరువు ముక్కంటి లాలు తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

## సిపిఎం పార్టీ పట్టణ మహాసభను జయప్రదం చేయండి.

సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్.



నేరేడుచర్ల అక్టోబర్ 18( నిజం చెపుతాం న్యూస్):

ఈనెల 22న దిర్శించర్ల గ్రామం లో జరిగే సిపిఎం పార్టీ పట్టణ మహాసభ ను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ కోరారు. శుక్రవారం ఆ పార్టీ కార్యాలయం అరిబండి భవన్ లో జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై రానున్న కాలంలో నేరేడుచర్ల పట్టణంలో ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని, దీనికి ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సీనియర్ నాయకులు కుంకు తిరుపతయ్య, నీలా రామ్మూర్తి, ఎస్కే ఆఫీస్, గుర్రం ధనమూర్తి, కృష్ణవేణి , పాతూరి శ్రీనివాసరావు, సట్టు. శ్రీను, దోరేపల్లి వెంకటేశ్వర్లు, కాసాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గోదాముల పరిశీలించిన కలెక్టర్ తేజస్ నందలాల్



పెన్ పహాడ్ అక్టోబర్ 18 నిజం చెబుతాం:

మండలంలోని నాగులపాటి అన్నారం లో గోదాములను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ శుక్రవారం సందర్శించి పరిశీలించినారు ప్రభుత్వం త్వరలో సన్న వడ్లను కొనుగోలు చేయనున్న నేపథ్యంలో ఈ గోదాముల్లో బస్తాలను భద్రపరిచేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా గోదాముల పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు అన్నారం బ్రిడ్జి గ్రామపంచాయతీని రికార్డులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసినారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి వారి సిబ్బంది తాసిల్దార్ ధారావత్ లాలు నాయక్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి ,గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు...

## దళారులను నమ్మి మోసపోవద్దు



బిఆర్డీఓ శ్రీనివాసులు

హుజూర్ నగర్ అక్టోబర్ 18 నిజం చెపుతాం

బిపిఎసిఎస్ ఆద్వర్యం లో దాన్యంకొనుగోలు కేంద్రం ప్రారంభం

హుజూర్ నగర్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఆర్డీవో శ్రీనివాసులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడుతూరైతులు పండించిన ధాన్యమును ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని గ్రేడ్ ఏ వన్ ధాన్యానికి 23 20 సాధారణ ధాన్యానికి 23 20 మద్దతు ధర తోపాటు సన్నబడ్ల కు రూ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. రైతులు దళాలను నమ్మి మోసపోవద్దని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఇన్చార్జి తాసిల్దార్ కే నాగేందర్ సివిల్ సప్లై డిటి రాజశేఖర్ సీఈవో పులిచింతల నరేందర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్లు దేవరం మల్లేశ్వరి రాయల వెంకటేశ్వర్లు గోసుల శ్రీనివాసు లచ్చిరాం నాయక్ మున్సిపల్ కౌన్సిలర్లు జక్కుల వీరయ్య జక్కుల శంభయ్య నాయకులు జక్కుల మల్లయ్య రైతులు మార్కెట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## 45 రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ గృహాలలో అన్ని పనులు పూర్తి చేసి పంపిణికి సిద్ధం చేయాలి.



కేసారం ఫేస్ 2 ఇందిరమ్మ కాలనీ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన..... కలెక్టర్

తాళ్ళ ఖమ్మంపహాడ్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన..

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 18 నిజం చెపుతాం న్యూస్ 5 రోజులలో డబుల్ బెడ్ రూమ్ గృహాలలో అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకి పంపిణి చేయుటకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండలం కేసారం వద్ద గల ఇందిరమ్మ ఫేజ్ 2 డబుల్ బెడ్ రూమ్ గృహాల సముదాయం ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ గృహా సముదాయం లోని అన్ని గృహాలకు కరెంట్, నీటి వసతి లాంటి అన్ని మౌళిక వసతులు పూర్తి చేయాలని అధికారులకి సూచించారు. వాటర్ సంప్, సెప్టిక్ ట్యాంక్ పనులు యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.విద్య తోనే సమాజంలో గుర్తింపు.....జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యతోనే సమాజం లో గుర్తింపు వస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండలం తాళ్ల ఖమ్మంపహాడ్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడతు విద్యార్థులకి అర్థమయ్యేలా విద్య భోదన చేయాలని,ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని కలెక్టర్ సూచించారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి..

### కొత్తపల్లి రేణుక సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి



సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 18 నిజం చెపుతా%శీ% న్యూస్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు చేసిందని, వాటన్నింటిని వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి రేణుక డిమాండ్ చేశారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అనేక రకాల వాగ్దానాలు చేసిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించి, రకరకాల కారణాలు చెబుతూ కాలం వెళ్లదీస్తుందని అన్నారు. మహిళలకు గృహ లక్ష్మీ పథకం కింద ఇస్తానున్న 2500 రూపాయలు ఏమైనవి అని ప్రశ్నించారు. వ్యవసాయ కార్మికులకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున 12 వేల పథకం ఎందుకు అమలు కావడం లేదో చెప్పాలన్నారు. రకరకాల కారణాలు చెబుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పక్కన పెడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, సూర్యాపేట పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, పిఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి సంతోషి మాతా, కోశాధికారి జయమ్మ, భాస్కర్, జానయ్య, జలెందేర్, యేసు, ఎల్లమ్మ,పద్మ, అనసుర్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న డాక్టర్ సునిల్ కుమార్



గతంలో కూడా పేదల డాక్టర్ గా, ఆపదలో కూడా నేనున్నానంటూ ముందుకొచ్చే మంచి మనసున్న వ్యక్తి డాక్టర్ సునీల్ కుమార్

సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 18 నిజం చెపుతాం న్యూస్

ఆపదలో పేద బ్రాహ్మణరాలు వార్తను సోషల్ మీడియా చూసిన సూర్యాపేట జిల్లా కేంద్రం లోని జ్యోతి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ డాక్టర్ సునీల్ కుమార్ స్పందించి 10వేల రూపాయలను ఆమె కుమారుడు వంశీ కృష్ణమాచార్యులకు శుక్రవారం జిల్లా కేంద్రంలో అందించారు. దేవునికి సేవ చేసే పేద బ్రాహ్మణునికి, మానవ సేవ చేసే నారాయణుడు డాక్టర్ సునీల్ కుమార్ ఆర్థిక సహాయం చేయడం ఎంతో ఆనందంగా ఉందని బంధువులు డాక్టర్ సునీల్ కుమార్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నరేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

## నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధరను పొందాలి

ఐకేపీ కేంద్రాలను ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 18 నిజం చెపుతా%శీ% న్యూస్

జిల్లా కేంద్రంలోని రాయినిగూడెం ప్రాంతాల్లో వార్డు కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మాజీ మంత్రి వర్యులు స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు ఐకేపీ దాన్యం కొనుగోలు కేంద్రాలను మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ తోపాటు మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్ మరియు ఎమ్మార్వో శ్యాం సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడారు. రైతులు ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టి కొని తేమ తాలు లేకుండా కేంద్రానికి తీసుకొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎంసీ శ్వేత,సీవో సువర్ణ,ఐకెపి కేంద్రాల నిర్వాహకులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు

## జ్ఞాన సుందర్ పైన చేసిన విమర్శలను కందూకూరి సోమన్న ఉపసంహరించుకోవాలి. ..


ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా చైర్మన్ వీర్జాల వేణు బలరాం

సూర్యపేట్ ప్రతినిధి అక్టోబర్ 18 నిజం చెపుతాం న్యూస్

కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూజ్ఞాన సుందర్ మాల కులత్వం బయట పడిందని, జ్ఞానసుందర్ రాజకీయ జీవితాన్ని మాదిగలచే అంతం చేస్తామని చేసిన విమర్శల్లో అర్థం లేదు.జ్ఞాన సుందర్ పుట్టుకకు మాలవాడైన ఆయన సేవలన్ని మాదిగలకే చేశాడనేది బహిరంగ రహస్యం.మాల మాదిగల ఐక్య ఉద్యామాలు చేసినవాడు. ఆయనకు కులం పిచ్చి లేదు, జనం పిచ్చి ఉంది.

మను వాద పార్టి బిజెపికి మద్దతు ఇవ్వడం అంటే మనువాద రాజ్యాంగానికి మద్దతు ఇవ్వడం లాంటిదే. మను వాదం అంటే మాల మాదిగలు బడికి పోవద్దు గుడికి పోవద్దు అంటరాని వాడు బానిసగా జీవించాలనే నిభంధనలు ఆమోదించినట్లే. మను వాద సిద్దాంతానికి మద్దతిచ్చిన మంద కృష్ణ మాలను మనువాదులుగా చిత్రీకరించడం సమంజసం కాదు.ప్రపంచం అంబేద్కర్ జన్మదినోత్సవాన్ని జ్ఞాన దివస్ అని ప్రపంచం ప్రకటించారు. కాని మందకృష్ణ గారు అంబేద్కను కూడ తక్కువ చేసి మాట్లాడుతుండడం సహేతుకం కాదు. యొక్క కార్యక్రమంలో లిఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ జంగం కరుణాకర్ ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సూర్యాపేట జిల్లా కో చైర్మన్ అశోద రవి కో చైర్మన్ కట్ట సైదులు కో చైర్మన్ కట్ల మురళికో చైర్మన్ బోయిల్ల అఖిల్ చెవుల రాము పాకలపాటి సునీత తదితరులు పాల్గొన్నారు

## తదుపరి సీజేఐగా జస్టిస్ సంజీవ్ ఖన్నా



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 18:సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయ మూర్తిగా(%జజీ×%) జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులయ్యే అవకాశం ఉన్నదని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ మేరకు తన వారసుడిగా సంజీవ్ ఖన్నా పేరును సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ కేంద్రప్రభుత్వానికి సిఫారసు చేసినట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 2022 డిసెంబర్ 17న సిజెఐ గా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ చంద్రచూడ్ నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు.

## గోమాతల పై క్రూరత్వం.. ఇంత దారుణమా...?

హిందుత్వ సంఘాలు ఏమి చేస్తున్నాయి...!!



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 19:గోమాతల్ని ఇంత క్రూరంగా చంపే హింసా వాధులని 80%మంది హిందువులు ప్రేమించడం శోచనీయం. మూగ జీవాలకు రక్షణ కల్పించవలసిన హిందుత్వ వాదులు కానరాక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది. గోవుని పూజించడం మానేసి హింసా వాదులుగా తయారవ్వడం వల్లనే వాళ్ళు ఇక్కడ పాతుకుపోయి. ప్రతిరోజూ రాక్షసాలు చేస్తున్నారు. గోవు చాలా తెలివైనది అంటారు మన పెద్దలు, ఒక గోవును శుభాకార్యంలో కానీ, హిందుత్వం ప్రకారంగా ఒక మనిషి జీవితం విడిచి నప్పుడు కానీ, గోమాతను సంభందించిన పండితుల ద్వారా శాస్త్రోత్తమంగా అప్ప చెపుతారు. అటువంటి గో మాతలను ఇంత క్రూరత్వంగా కట్టి పడేసి, కట్టేస్తుంటే, మిగిలిన మూడు గోవులు అక్కడే ఉన్నాయి. వాళ్ళని పొడిచే ప్రయత్నం. లేదా పారిపోయే ప్రయత్నం కూడా చేయలేదు. ఒక్క మతోన్మాద శక్తులు ఇలా వ్యవహారం సరిదిద్దుకొని ఘాతుంటే, అంత బరువైన గోవును కింద పడేసాడు చుడండి. లక్ష గోవు లు వాళ్ళకి లొంగితే ఒక్కటి ఎదురు తిరుగుతుంది. దీన్ని మనం గమనించాలి. మతోన్మాద శక్తులు ఇటువంటి దుస్సాహశానికి రాకుండా తరిమి తరిమి కొట్టాలి. ఈ దేశంలో ఉంచడం హిందువుల ప్రాణాలకు ప్రమాదం అని గుర్తించడానికి హిందువులు ఇష్టపడడం లేదు, మతోన్మాదం లేకుండా అందరిని ప్రేమించడమే హిందూ ధర్మం, అని భావించే మూరు?లే హిందూ హత్యలకు, 26 రకాల జిహాద్ లకు కారణ భూతులని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## కీలక ప్రదేశాల్లో ఫ్లెక్సీలు, పోస్టర్లపై నిషేధం దిశగా ఏపీ ప్రభుత్వం..!




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 18:ఆంధ్రప్రదేశ్ లోని ప్రతీ జిల్లాలోని, ప్రతీ సెంటర్ డివైడర్లలో ఫ్లెక్సీలు, పోస్టర్ల ఏర్పాటుపై నిషేధం విధిస్తున్నామని చెప్పిన మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఇష్టా రాజ్యంగా వెలుస్తున్న పోస్టర్లపై వివిధ సంఘాలు పెట్టిన పిటిషన్ లపై ప్రభుత్వం మేల్కొంది. ఇప్పటికే వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాన్ని చేశాయని మంత్రి నారాయణ తెలిపారు. త్వరలో ఏపీలోనూ నిషేధానికి సంబంధించి చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకోబోతోంది. పట్టణాల్లోని కీలక ప్రదేశాల్లో ఫ్లెక్సీలు, పోస్టర్ లు ఏర్పాటు చేయడంపై నిషేదం విధించాలన్న ఆలోచన చేస్తోంది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. నెల్లూరు నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడంతో పాటు వివిధ కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ ఈ కీలక విషయాన్ని వెల్లడించారు. పట్టణ ప్రధాన రహదారి సెంటర్ డివైడర్లలో ఫ్లెక్సీలు, పోస్టర్ లు ఏర్పాటు చేయకుండా నిషేధం విధిస్తున్నామని మంత్రి తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు చట్టాన్ని చేశాయని చెప్పిన మంత్రి నారాయణ.. త్వరలో మన రాష్ట్రంలో కూడా చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. అలాగే పట్టణాల్లోని గోడలకు పోస్టర్లు అంటిస్తే వాటిని వెంటనే తొలగిస్తామని చెప్పారు. ప్రచారాలు చేసుకునేందుకు సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్లు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## అనంతపురంలో మునిసిపల్ కార్మికుల నిరసన కార్యక్రమం



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర అక్టోబర్ 18 :

అనంతపురం కార్పొరేషన్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కే.నాగభూషణం మాట్లాడుతూ.. కార్మికులు విధులు నిర్వహించటానికి పనిముట్లు తెప్పించాలని రెండేళ్లుగా పోరాటం చేస్తున్నామని చెప్పారు. సమస్య పరిష్కారం కాలేదన్నారు.

## గర్ల్స్ హై స్కూల్ విద్యార్థిని 'భువన' జిల్లా ఫస్ట్



తూర్పుగోదావరి జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పీఎం శ్రీ పాఠశాలలకు నిర్వహించిన వివిధ పోటీల్లో భాగంగా నృత్య విభాగంలో అనపర్తి గర్ల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థిని యన్. భువనప్రియ జిల్లాలో ప్రథమంగా నిలిచింది. రాజమండ్రిలో జరిగిన వివిధ పోటీల్లో గర్ల్స్ హై స్కూల్ నుంచి వివిధ విభాగాలు పోటీల్లో పాల్గొన్నారని అందులో విద్యా వైభవ్ విభాగంలో తొమ్మిదవ తరగతి విద్యార్థిని నందం భువన ప్రియ ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయిలో జరగబోయే పోటీలకు ఎంపిక అయిందని ప్రధాన ఉపాధ్యాయిని కర్రి కల్యాణి తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొని ప్రథమంగా నిలిచిన భువన ప్రియ ను మరియు వివిధ విభాగాల్లో పాల్గొని ప్రశంసలు పొందిన విద్యార్థినులను వారికి అన్ని విధాలుగా సహకరించిన ఉపాధ్యాయులు ఆర్. సరిత, ఎస్ సూర్యనారాయణ రెడ్డి,వై బి ఎస్ ఆచార్యులను ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు హై స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ నల్లమిల్లి విజయలక్ష్మి తదితరులు అభినందించారు.

## బిజెపి సభ్యత్వాల రివ్యూ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా (రాజమండ్రి)అక్టోబర్ 18..నిజం చెపుతాం న్యూస్..

రాజమహేంద్రవరంలో జిల్లా బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షులు బీజేపీ నాయకులతో రాష్ట్ర ఎన్నికల ఇంచార్జి, ఉత్తరప్రదేశ్ మాజీ మంత్రి, ప్రయాగరాజ్ ఎమ్మెల్యే సిద్దార్థనాథ్ సింగ్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి అధ్యక్షతన "బిజెపి సభ్యత్వాల రివ్యూ సమావేశం" జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు తో కలిసి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ... ప్రధాని మోడీ సారధ్యంలో భారతదేశం సూపర్ పవర్ గా ఎదుగుతుందని, ప్రధాని మోడీకి మరింత మద్దతుగా బిజెపిని బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ ములగపాటి శివరామకృష్ణరాజు, నాలుగు మండల పార్టీ అధ్యక్షులు గంగిరెడ్డి, పవన్ రెడ్డి, సత్యనారాయణ, సాయి రామ్, బుల్లిరెడ్డి,లక్ష్మి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిల్లలకు సరైన పౌష్టికాహారం,విద్యను అందించాలి

జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



పార్వతీపురం, అక్టోబర్ 18(నిజం చెపుతాం ప్రతినిధి) : అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు సరైన పౌష్టికాహారం, నాణ్యమైన విద్యా బోధనను అందించాలని, లేకుంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ హెచ్చరించారు. పార్వతీపురం మండలం డోకిశీల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రం లోని పిల్లలకు సంబందించిన మందులను, శానిటైజేషన్ సంబంధించిన సామాగ్రి స్టాక్ ను పరిశీలించారు. కేంద్రంలోని హాజరుపట్టీని, స్టాక్ రిజిష్టర్లను పరిశీలించి నిల్వ ఉన్న గ్రుడ్లు, బియ్యం, పప్పు తదితర వివరాలపై ఆరా తీశారు. డిఆర్డిఎ పీడీ వై.సత్యంనాయుడు,డిఎల్డిఓ రమేష్ రమణ, తహసీల్దార్ వై.జయలక్ష్మి, యంపిడిఓ రూపేష్ కుమార్, సీడిపిఓ శ్రీనివాస రావు, అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, గ్రామ సర్పంచ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ చదువుతూ యోగా డిప్లమో...




వైద్య విద్యార్థిని ఇందు ని సత్కరించిన జిఎస్ఎల్ చైర్మన్ గన్ని.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)అక్టోబర్ 19..నిజం చెపుతాం న్యూస్..ఒత్తిడి అధిగమించేందుకు యోగ చక్కని తరుణోపాయమని జిఎస్ఎల్ ఎడ్యుకేషనల్ ఇనిస్ట్యూషన్స్ చైర్మన్ గన్ని భాస్కరరావు తెలిపారు. ఎంబిబిఎస్ చదువుతూ యోగాలో డిప్లొమా పూర్తి చేసిన వైద్య విద్యార్థిని చెవ్వూరి ఇందు భాగ్యశ్రీ కి జిఎస్ఎల్ ప్రతినిధులు గన్ని భాస్కరరావు, గన్ని సందీప్ లు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ వైద్య విద్యలో విద్యార్థులపై ఎంతో ఒత్తిడి ఉంటుందన్నారు. యోగాను సాధించడం ద్వారా ఆనందంగా.. ఆహ్లాదంగా విద్య కొనసాగించుకోవచ్చని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎల్కేజీ నుంచే విద్యార్థులపై ఒత్తిడి ఉంటుందని చదువుతోపాటు యోగాకు ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థుల తల్లిదండ్రులకు గన్ని సూచించారు. ఎంబిబిఎస్ తృతీయ సంవత్సరం చదువుతున్న హిందూ యోగా డిప్లమో పూర్తి చేసిన సందర్భంగా దుస్సాల్వా కప్పి సత్కరించారు . ఇందు ను ప్రోత్సహించిన తల్లిదండ్రులు చెవ్వూరి తులసీరామ్, ఉమాదేవిలను , జిఎస్-ఎల్ కాలేజ్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అప్పారావు ,యోగాలో తర్ఫీదు ఇచ్చిన యోగ అసిస్టెంట్ ప్రొఫెసర్ పెద్దింటి ఎర్ని ఆశ లను జిఎస్ఎల్ యాజమాన్యం అభినందించింది.

## మునిపల్లె మామిళ్ళపల్లి గ్రామాలలో పల్లె పండుగ..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)18-అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు 0ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల పన్నులు ఎన్ఆర్ఇజిఎస్ 100% నిధులుతోరూ .4500 కోట్లతో 3 వేల సీసీరోడ్లు, 500 కిలోమీటర్లు తారు రోడ్లు, 25 వేల గోకులాలు, 10 వేల వాన నీటి సంరక్షణ కంథకాలకు పంచాయతీ గ్రామం సభలో ఆమోదం పొంది పనులు చేయటానికి పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం నిర్వహిస్తుందని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం పొన్నూరు మండలంలోని మునిపల్లె మామిళ్ళపల్లి గ్రామాలలో పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు పార్లమెంట్ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, మొవ్వ వెంకటకృష్ణ, బుడ్డా వెంకట శివమ్మ, వేజెండ్ల సామ్రాజ్యం, పఠాన్ బాషా, నాగ భైరవ వెంకట పూర్ణచంద్, చిలమకూరి వెంకటేశ్వరరావు, రావుల మంగావతి, సౌపాటి వెంకట్రావు, రామినేని శ్రీనివాసరావు, మున్నంగి సుబ్బారెడ్డి, గరిగంటి సాయిబాబు, ఆరమండ విజయ్, చిలుక రవి, విరయ్య, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక సరఫరా సాంకేతిక సమస్య పరిష్కారం చెయ్యాలి-కలెక్టర్ ప్రశాంతి



తూర్పుగోదావరి జిల్లా (రాజమండ్రి)అక్టోబర్ 18..నిజం చెపుతాం న్యూస్..

ఇసుక సరఫరా విధానం లో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని, అందుకు అనుగుణంగా అవసరమైతే ఆఫ్ లైన్ విధానంలో గత పద్ధతినే అనుకరించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టంచేశారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఇసుక బుకింగ్ విధానం నుంచి రవాణా వ్యవస్థ వరకూ ఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్లైన్ లో బుకింగ్ విధానం లో సాంకేతిక పరమైన సమస్య వలనఆ బుకింగ్ కాకపోవడం వల్ల ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టే బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఆమేరకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలన్నారు. వినియోగదారునికి సాధ్యమైనంత ఎక్కువగా ఇసుక లభ్యత అందుబాటులో ఉంచాల్సి ఉందన్నారు. సీజ్ చేసిన ఇసుక ను ప్రభుత్వ పనుల కోసం వినియో గించుకోవాలన్నారు. ఇసుక రవాణా వ్యవస్థ కోసం ఎంప్యానల్ మెంటు అయిన వాహనాల ద్వారా చేపట్టాలని, ఇందు కోసం అసోసియేషన్ తరపున ఒకరిని కేటాయించేలా వారితో మాట్లాడాలన్నారు. స్థానికంగా సమస్య పరిష్కారం కోసం క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఇసుక, మట్టి, గ్రావెల్ త్రవ్వకాలు కోసం అనుమతులు తప్పనిసరి అని, ఐతే అక్కడక్కడ జరుగుతున్న ఘటనలు చోటు చేసుకోవడం పై ఆర్డీవోలు వివరణ కోరడం జరిగింది. ప్రతి ఇసుక రీచ్ కి సమీపంలో ఉన్న సచివాలయం ద్వారా ఇసుక రవాణా కోసం టోకెన్ జారీ చెయ్యాలని, ప్రతి 10 ఆర్డర్లు కు ఒక పోలీసు బందోబస్తు నడుమ ఇసుక సరఫరా పాయింట్ నుంచి ఇసుక సరఫరా విధానం పర్యవేక్షణా చేపట్టాల్సి ఉంటుందనీ కలక్టర్ ఆదేశించారు.

## వ్యవసాయ కమతాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు




తూర్పుగోదావరి జిల్లా(కడియం)అక్టోబర్ 18..నిజం చెపుతాం న్యూస్..

కడియం మండలం జేగురుపాడు గ్రామంలో రైతు కమతాలలో ప్రదర్శన నిమిత్తం వేసిన నూతన వరి రకాల పనితీరు, పంట ఎదుగుదల, దిగుబడులు ఆశాజనకంగా ఉన్నాయనీ, రైతులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారనీ, తూర్పుగోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్, డా. చల్లా వెంకట నరసింహారావు, డా. మానుకొండ శ్రీనివాస్ శుక్రవారం పత్రిక సమావేశంలో విలేకరులకు తెలిపారు. ఈసార్వా కాలంలో పరిశోధన నిమిత్తం, రైతు కమతాలలో పరిశీలిస్తున్న రకాలైన బిపిటి 2841, బిపిటి 2858, బిపిటి 3082, ఎంటియు 1275, ఎంటియు 1310, ఎంటియు 1271 వంటి నూతన రకాలు మంచి ఫలితాలు ఇస్తున్నవని కడియం మండలం జేగురుపాడు వద్ద క్షేత్ర పరిశీలనలో శాస్త్రవేత్తలు తెలిపారు.ఈక్షేత్ర ప్రదర్శనలో ఏరువాక కేంద్రం శాత్రవేత్తలు డా. చల్లా వెంకట నరసింహారావు, డా. మానుకాండ శ్రీనివాస్ లతోపాటు కడియం మండల వ్యవసాయ అధికారి కె ద్వారకాదేవి, విఎఎ లు పి. సుధీర్ కునూర్, పి. కోటేశ్వర రావు, అభ్యుదయరైతులు పాతూరి వెంకట్రావు చౌదరి, బొడ్డు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లలచెరువు మండలం అన్ని గ్రామ పంచాయతీల్లో పల్లె పండుగ వారోత్సవాలు



నిజం న్యూస్ అక్టోబర్ 18( ఎర్రగొండపాలెం ప్రతినిధి) ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలంలో కనుల పండుగలా పల్లె పండుగ వారోత్సవాలు గ్రామాలలో.సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన టీడీపీ నాయకులుపల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు .ఆదేశాల మేరకు పుల్లలచెరువు మండలం చెన్నంపల్లి, చాపలమడుగు, కొత్తూరు, నాయుడుపాలెం, కవలకుంట్ల, గంగవరం, కొమరోలు, పుల్లలచెరువు గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ . తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి కాకర్ల కోటయ్య .మరియు టీడీపీ కూటమి నాయకులు కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సురవరం గ్రామ రోడ్డు సమస్యపై పాడేరు ఐటీడీఏ పిఓ కు వినతి పత్రం



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా( అక్టోబర్ 18) జీకే వీధి గూడెం కొత్త మండలం చెందిన లకవరపుపేట పంచాయితీ లో సురవరం గ్రామం అభివృద్ధికి ఆమడు దూరంలో ఎన్నో ప్రభుత్వాలు మారాయి గాని కనీసం రోడ్డు నిర్మాణం కూడా చేపట్టలేదు ఎన్నో గ్రామ సభలలో దరఖాస్తులు పెట్టిన ఫలితం లేదు ఎంతోమంది మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోవడంతో సురవరం గ్రామస్తులు మహిళలు పెద్దలు కలిసి ఈరోజు అల్లూరి జిల్లా ఐటీడీఏ పీవో అభిషేక్ కు సురవరం గ్రామ సమస్యలపై వినతి పత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో లకవరపు పేట (ఉప సర్పంచ్ )బి గంగాధర్, గ్రామ పెద్ద ఎస్ పెద్దబ్బాయి, ఎస్ చిన్నలి దొర, ఎం, సన్యాసిరావు ఎస్, శ్రీను కె,రామారావు మాజీ( ఎంపీటీసీ) వి,నారాయణరావు, పాల్గొన్నారు

## కలెక్టర్, పి. ఓ దృష్టికి చిన్నజడుమూరు గ్రామసమస్యలు



నిజం న్యూస్ జీకే విధి అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 18

గూడెం కొత్తవీది మండలం సంకాడ పంచాయతీ పరిధిలో గల చిన్నజడుమూరు గ్రామసమస్యల పై కలెక్టర్, పి. ఓ లకు వినతిపత్రం సమర్పించటం జరిగిందిని చిన్న జన్మరు గ్రామస్తులు, కూటమి నాయకులు అన్నారు గత 10 సంవత్సరాలు గా మాగ్రామంలో పంచాయితీ నిధులను ఎటువంటి పనులు చేపట్టలేదని ,ఈ విషయమై గ్రామసభలో ప్రస్థావించగా తదుపరి వచ్చేనిధులనుండి కేటాయిస్తామన్నారని ఆర్ టి ఇ ద్వారా సమాచారం కోరగా అర్ధం కాని చేతివ్రాతలతో ఇచ్చారని 14వ15వ ఆర్థికసంఘము నిధుల ద్వారా కాని మాగ్రామంలో ఎటువంటి కార్యక్రమాలు చేపట్టినట్టు అందులో లేవని స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న నేటికీ మాగ్రామంలో ఒక స్కూల్ , అంగన్వాడీ సెంటర్ లేవని ,పిల్లలకు, గర్భవతులకు ఇచ్చే పౌష్టిక ఆహారం తెచ్చుకోవాలన్నా పక్క గ్రామమైన నిమ్మలపాలెం వెళ్లాల్సి వస్తుందఎన్నారు. మాకు కమ్యూనిటీ భవనం, పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు కూడా లేవన్నారు. మాగ్రామం సంకాడ పంచాయితీ పరిధిలో ఉందో లేదో తెలియటం లేదని గ్రామస్తులు, కూటమి నాయకులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈకార్యక్రమంలో ఊలం ఈశ్వర్ రావు, కూటమి నాయకులు, దేశగిరి గోవింద్, ఊలం బాబురావు, దేశగిరి సంజీవ్, గ్రామస్తులు తదితరులు పాల్గున్నారు.

## రింతాడా బాలికల ఆశ్రమ పాఠశాలలో పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా( అక్టోబర్ 18 ) జీకే వీధిజిల్లా కలెక్టర్ ఆదేశాల ఆదేశాల మేరకు, జీకే.వీధి ఆస్పత్రి పరిదిలో గల , రింతాడ గర్ల్స్ హాస్టల్ లో,సబ్ యూనిట్ అధికారి, ఆర్ ,కన్నబాబు ఆధ్వర్యంలోని ఫోకల్ స్ప్రెయింగ్ చేయడం జరిగినది,, మొత్తం 50 గదులలో ఏ సి ఎం 5% దోమల మందు పిచికారి చేయడం జరిగినది, దోమల మందు పిచికారీ వలన , మలేరియా,డెంగ్యూ, జ్వారాలు రాకుండా ఉంటాయిన్నారు.ప్రతీ ఒక్కరు దోమ తెరలు విధిగా వినియోగించుకోవాలని ,ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలన్నారూ. పాఠశాల చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, ,ఏ కొద్ది పాటి జ్వరం వచ్చిన నిర్లక్ష్యం చేయకుండా, రక్త పరీక్షలు చేయించుకుని, సకాలంలో మందులు వేసుకోవాలని సూచించారు.కాచి చల్లార్చిన నీరు త్రాగాలి. ముఖ్యంగా వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని విద్యార్దులకు ఆరోగ్య విద్య సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో, సబ్ యూనిట్ అధికారి ఆర్ కన్నబాబు , హెల్త్ అసిస్టంట్. ఎం సత్య నారాయణ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు, టీ.పాపియమ్మ , వార్డెన్ స్కూల్ ఏ ఎన్ ఎం , కృష్ణవేణి, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచండి ఆరోగ్యంగా ఉండండి



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 18) జికె వీధి

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని

పంచాయితీ కార్యదర్శి, ,ఉప సర్పంచ్, కూటమి నాయకులు పేర్కొన్నారు

ప్రతి శుక్రవారం శ్రమదానం చేయాలని అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పిలుపు మేరకు.గూడెం కొత్త వీధి మండలం,రింతాడ పంచాయితీ మాలీవీధి గ్రామంలో శుక్రవారం ఉదయం పరిసరాలు పరిశుభ్రం చేయడంలో శ్రమదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, వైసిపి సీనియర్ నాయకుడు బొబ్బిలి వెంకట్రావు,పంచాయితీ సిబ్బంది,కూటమి నాయకులతో పాటు గ్రామ ప్రజలు,యువకులు,మహిళల భాగ్యసామ్యంతో శ్రమదానం చేశారు. ఆ గ్రామ ఆవరణలో స్వచ్ఛందంగా శ్రమదానం చేసి సిసి రోడ్ ఇరువైపులా, పరిసర ప్రాంతాలలో చెత్తను ,పిచ్చి మొక్కలను తుప్పలను ,నిల్వ ఉన్న నీరుని తొలగించారు.క్లాప్ మిత్రులతో బీజింగ్ వేయించారు. కూటమి నాయకులు నడేలా పాండురాజ), కొయ్యం బాలరాజు , వైసిపి సీనియర్ నాయకుడు బొబ్బిలి వెంకటరావు, పంచాయితీ సచివాలయం అధికార సిబ్బంది,ఆశ కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్త,క్లాప్ మిత్రలు,గ్రామస్తులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లి గ్రామంలో పల్లె పండుగ అనే కార్యక్రమం



నిజం న్యూస్ కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 18 గూడెం కొత్తవీధి మండలం. దేవరపల్లి గ్రామ పంచాయతీలో పల్లె పండగ అనే కార్యక్రమం నిర్వహించబడింది ఆంధ్రప్రదేశ్. శ్రీ గౌరవనీయులైన. సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు ఆదేశాల మేరకు దేవరపల్లి పంచాయతీలో పల్లె పండగ అనే కార్యక్రమం సర్పంచ్ మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్. సిరి బాల బుజ్జిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా ప్రజలకు అభివృద్ధి చేకూర్చడం చాలా శుభ పరిణామం అని అన్నారు ప్రభుత్వం ఉపాధి హామీ ద్వారా నిర్ణయించినటు వంటి నిధులను ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన పేర్కొన్నారు కేంద్ర రాష్ట్ర ఆదేశాల మేరకు పల్లె పండుగ ఇప్పటినుండి ప్రతిరోజు జరగాలని ఎందుకంటే. గత ప్రభుత్వం. అభివృద్ధి కార్యక్రమాలు చేసుంటే.. . ఈ పరిస్థితి వచ్చేది కాదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి. పల్లె పండగలు జరుపుకుంటూ. పండగ వాతావరణం తీసుకొచ్చామని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవరపల్లి .ఎంపీటీసీ.పోతురాజు కృష్ణమూర్తి. కూటమి నాయకులు. ముట్టడం రామకృష్ణ. కాకూరు శేఖర్. గుమ్మడి రాజబాబు. లకే రామారావు . శెట్టి రామరాజు. కిల్లో గోపాల్. ఉపాధి హామీ పథకం అధికారులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కెనాల్ రోడ్డు అభివృద్ధికి శతవిధాలుగా, శాయశక్తులా ప్రయత్నిస్తున్న ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)అక్టోబర్ 18..నిజం చెపుతాం న్యూస్..

చఇప్పటికే పలు రకాల ప్రతిపాదనలు అటు రాష్ట్ర ప్రభుత్వానికి,ఇటు కేంద్ర ప్రభుత్వానికి అందజేసిన ఎమ్మెల్యే నల్లమిల్లిచమొక్కవోని దీక్షకు మారుపేరు నల్లమిల్లి అంటూ సర్వత్రా అభినందనలు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో అతి కీలకమైన రోడ్డు వేమగిరి - కాకినాడ రోడ్డు. కానీ గత కొన్నేళ్ళుగా ఈ రహదారిపై ప్రయాణం నరకప్రాయంగా మారిన సంగతి తెలిసిందే. 2014-19 కాలంలో ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి 9 కోట్ల నిధులతో మరమ్మత్తులు చేయించి ప్రజలను కష్టాల నుండి గట్టెక్కించినప్పటికీ తర్వాత వచ్చిన వైయస్సాసిపి పాలకుల నిర్లక్ష్యం ఈరోడ్డుకి శాపంలా మారిందనే విమర్శలు వస్తున్నాయి. అయితే నాలుగు మాసాల క్రితం మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిచిన నల్లమిల్లి తన దృష్టి అంతా ఈ రోడ్డు నిర్మాణం పైనే పెట్టారు. తాత్కాలిక మరమ్మత్తుల నిమిత్తం 6.60 కోట్లు మంజూరు చేయించారు. వరుస తుఫానుల నేపధ్యంలో పనులు మొదలవడం కాస్త ఆలస్యం అయింది. రెండు మూడు రోజులలో పనులు మొదలయ్యే అవకాశం ఉంది.అనపర్తి నియోజకవర్గ పరిధిలో సర్వే చేసిన అధికారులు 20 కోట్ల నిధులు అవసరం అని తేల్చారు అయితే వేమగిరి నుండి కాకినాడ వరకూ ఎంత ఖర్చు అవుతుందో తేల్చమని కోరడంతో ఆపనిలో అధికారులు తల మునకలై ఉన్నారు.ప్రస్తుతం మంజూరైన 6.60 కోట్ల మరమ్మత్తుల నిధులు తప్ప మిగతావన్నీ ప్రతిపాదనల స్థాయిలో ఉన్నాయి. అభివృద్ధి ప్రధాతగా పేరు పొందిన నల్లమిల్లి ఏదో ఒకటి సాధించగలరని నాలుగైదు నియోజకవర్గాల ప్రజలు నమ్మకంతో ఉన్నారు.

## గిరిజనులు అంటే ఎందుకు అంత చులకన!!



రాష్ట్ర వ్యాప్తంగా 2712.50 కోట్లు కేటాయించి అల్లూరి సీతారామరాజు జిల్లాకు ఎందుకు నిధులు కేటాయించలేదు!!

కూటమి ప్రభుత్వం పై సూటిగా!! ప్రశ్న నిజం న్యూస్ న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అక్టోబర్ 18 జీకే విధి మండల సర్పంచులు పోరం అధ్యక్షులు దామనపల్లి పంచాయతీ సర్పంచ్ కుందేరి రామకృష్ణ

మీడియా తో మాట్లాడుతూ 2024 ఆగష్టు 23 న జరిగిన పనుల గుర్తింపు తీర్మానాలు

మన గ్రామ పంచాయితీమన గ్రామ సాధికారత మన గ్రామ సభలో ఇచ్చిన ప్రతిపాదనలకు నిధులు కేటాయించాలని!! పంచాయితీ రాజ్ శాఖ గౌరవ మంత్రి వర్యులు లిశ్రీ కొణిదెల.పవన్ కళ్యాణ్ కు కోరుతూ ఇప్పుడు మెటీరియల్ కాంపోనెంట్స్ ద్వారా 25 జిల్లాలకు సిసి రోడ్. డ్రైనేజ్ ఇతర పనులకు నిధులు ఇచ్చిన మాదిరిగా

అల్లూరి సీతారామరాజు ఎందుకు నిధులు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగష్టు 23న మన పంచాయితీ,మన సాధికారత గ్రామ సభల్లో ప్రభుత్వం ఆదేశాల మేరకు మండల అధికారులు!!నోడల్ బృందాలతో అని పంచాయతీ కేంద్రాల వద్ద ప్రజల సమక్షంలో బహిరంగ గ్రామ సభ ఏర్పాటు చేసి పనులను గుర్తించి!! ఎస్టుమేషన్లు వేసి!!

నిధుల విడుదలకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించారని!!అయితే రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలు ఉండగా అల్లూరి సీతారామరాజు జిల్లా తప్పించి 25 జిల్లాలకు 2712.50 కోట్లా( రెండు వేల ఏడు వందల పన్నెండు కోట్ల యాభై లక్షల )రూపాయలు ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి శంకుస్థాపనలు ప్రారంభోత్సవలు జరుగుతున్నాయని తెలిపారు..

## జాతీయ రహదారి, రైల్వే లైన్ లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

నిజం న్యూస్ బ్యూరో (%ఎ%కినాడ జాతీయ రహదారి, కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ ఏర్పాటు మూలంగా ఉత్పన్నమైన క్లెయిమ్ లు, అభ్యంతరాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి దశల వారీగా పరిష్కరించుకుంటూ పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించి జాతీయ రహదారి, రైల్వే లైన్ అలైన్మెంట్ సమస్యలపై సంప్రదింపులు, భూసేకరణ స్థితిగతులు, సర్వే నివేదికలు, మ్యాపులు అలైన్మెంట్ అభ్యంతరాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైలు రోడ్డు మార్గాలు ఆలైన్మెంట్లో భూములు గృహాలు కోల్పో యిన నిర్వాసితులు అభ్యం తరాలను సామరస్య పూర్వకంగా పరిష్కరిస్తూ పురోగతి సాధించాలని సూచించారు అభ్యంతరాలు పరిష్కారానికి గడువులు విధిస్తూ అధికారులకు తగు సూచనలు చేశారు. సర్వే నెంబర్లు వారిగా రిజిస్ట్రేషన్ విలువలను గణించాలని అదేవిధంగా అలైన్మెంట్ లో గల నిర్మాణాల విలువలను రహదారులు భవనాలశాఖ ఇంజనీర్ల తో గణించాలని, ఉద్యాన చెట్లను ఉద్యాన శాఖ అధికారులద్వారా విలువలు గణించి నష్టపరి హారాలను చెల్లించాలని ఆదేశించారు. శివకోడు వద్ద లాకులు దెబ్బతినకుండా అలైన్మెంట్ లో మార్పులు చేయాలని సూచించారు అదేవిధంగా గెద్దాడ వద్ద బరియల్ గ్రౌండ్ కు ప్రహరీ గోడ, అప్రోచ్ రోడ్డుకు అంచనాలు రూపొం దించాలన్నారు. కోటిపల్లి - నరసాపు రం రైల్వే లైన్ కు సంబంధించి కోటిపల్లి- భట్నవిల్లి వరకు అవార్డు పాస్ అయిందని భూములను రైల్వే శాఖకు స్వాధీన పరచాలని ఆదేశించారు అదేవిధంగా అయినవిల్లి మండలంలో 13 కిలో మీటర్లు రైల్వే లైన్ స్థలాలను రైల్వేశాఖకు స్వాధీన పరిచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భట్నవిల్లి- పేరూరు రైలు మార్గానికి సరిహద్దులు రైల్వే ఇంజనీర్లు సర్వేయర్ల సహకారంతో ఏర్పాటు చేయాలని, గుడిమెళ్ళంకలో రైలు మార్గం ఏర్పాటుకు భూసేకరణ ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెసి టీ నిషా%శీ%తి, ఆర్డీవోలు కే మాధవి, శ్రీకర్, ఖతీబ్ కౌసర్ భానో, జాతీయ రహదారులు పీడీ సాయి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డిఎస్సీ ఆదివాసీలకు దగా డిఎస్సీ కాబోతుంది:ఆదివాసీ పార్టీ

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 18 )మెగా డిఎస్సీ ఆదివాసీలకు దగా డిఎస్సీ కాబోతుందని ఆదివాసీ డిఎస్సీ ఉద్యోగాభ్యర్థులు

పోరాటానికి సిద్ధంకండని భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు పిలుపు నిచ్చారు.ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచార సమయంలో డిఎస్సీ అభ్యర్థులకు ఇచ్చిన హామీ ప్రకారం మెగా డిఎస్సీ ఫైల్ పైన మొదటి సంతకం చేసారు.అదే ఎన్నికల సమయంలో అరకు,కురుపాం లలో చంద్రబాబు నాయుడు జిఓ 3ని తీసుకొస్తామని,అవసరమైతే కోర్ట్ కు వెళ్తామని హామీ ఇవ్వడం జరిగింది.మెగా డిఎస్సీ ఫైల్ మీద సంతకం పెట్టిన చంద్రబాబునాయుడు ఇంతవరకు జిఓ 3 గురించి మాట్లాడలేదు.నవంబర్ లో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ వస్తుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.జిఓ 3 గానీ ప్రత్యామ్నాయ జిఓ గానీ లేకుండా డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తే స్థానికి ఆదివాసీలకు రావాల్సిన 100 ఉద్యోగాలలో 6 ఉద్యోగాలు మాత్రమే వస్తాయి.మిగతా 94 ఉద్యోగాలు కోల్పోవలసివస్తుంది.ఈ విషయం పదేపదే చెప్తున్నాం.ఇప్పటికే డిఎస్సీ ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు పెట్టి కోచింగ్ తీసుకొంటూ ప్రిపేర్ అవుతున్నారు.మరోవైపు నోటిఫికేషన్ లో ఉద్యోగాలు ఉండవు.జనరల్ కోటాలో పోస్ట్ లకు పోటి పడాలి.అదే జిఓ 3 ఉండి ఉంటే షెడ్యూల్డ్ ప్రాంతంలో ఎన్ని ఉద్యోగాలు ఉంటే అన్ని ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకే ఉండి ఉండేవి.జిఓ 3ని సుప్రీంకోర్ట్ రద్దు చేసిన తర్వాత జిఓ 3 స్థానంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం తీసుకొని రావాలని ఆదివాసీలుగా మేం కోరుతున్నప్పటికి ప్రభుత్వం నిర్లక్షం చేస్తుంది.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఆలయ్ బలయ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

**- మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి**



ఇల్లంతకుంట, అక్టోబర్ 18 ( నిజం చెపుతాం)మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి సాయిరాం గార్డెన్ లో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి మాజీ చైర్మన్ రసమయి బాలకిషన్ గారి ఆధ్వర్యంలో ఈనెల 20న ఉదయం10 గంటల నుంచి అలయ్ బలయ్,ధూం ధామ్ సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బీఆర్ఎస్ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి లు పేర్కొన్నారు.శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల నసమావేశంలో సిద్ధం వేణు,పల్లె నర్సింహారెడ్డిలు మాట్లాడుతూ రసమయి బాలకిషన్ గారి ఆధ్వర్యంలో జరగబోయే అలయ్ బలయ్ కార్యక్రమానికి మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు గార్లు హాజరుకాబోతున్నట్లు తెలిపారు.అలయ్ బలయ్ కార్యక్రమానికి ఇల్లంతకుంట మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ ఉప సర్పంచ్ లు, మాజీ డైరెక్టర్ లు, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు,బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు అందరూ హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య యాదవ్, మోహన్ రావు, మెరుగు రాజు గౌడ్, ఎంధ్ర చందన్, ఓర్పుల రాములు యాదవ్, కూనబోయిన రఘు తదితరులు పాల్గొన్నారు

# దొంగల పాలిట ఆయన సింహ స్వప్నం

**- పెబ్బేరు మండలంలో ఎస్సై**



(నిజం చెబుతాం) పెబ్బేరు మండలం అక్టోబర్ 18పెబ్బేరు మండలంలో సంత కు ఒక ప్రాధాన్యత ఉంది రాష్ట్ర నలుమూలల నుండి వివిధ వ్యాపారస్తులు గొర్రెల కాపరులు ఎద్దుల వ్యాపారులు మహారాష్ట్ర కేరళ అలాగే తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాలలో పేరెన్నిక గల సంత పెబ్బేరు సంత కొన్ని లక్షలలో లావాదేవీలు నడుస్తాయి అలాంటి పెబ్బేరు లో రాష్ట్ర నలుమూలల నుండి వచ్చే దొంగల ముఠాకు కొలువైనది పెబ్బేరు సంత అదే కాకుండా పెబ్బేరు నలుమూలల నుండి వాణిజపరంగా చాలా అభివృద్ధి చెందిన పుర పట్టణం అలాంటి ప్రదేశంలో గత కొన్ని సంవత్సరాల నుండి ఎన్నో దొంగతనాలు దోపిడీలు జరిగాయి పట్టుబడ్డ వాళ్ళు పట్టుబడ్డరు కానీ ఇప్పుడు ఉన్న ఎస్సై . హరి ప్రసాద్ రెడ్డి గారు ఆయన వచ్చిన సంవత్సరం ఆరు నెలల్లో క్రైమును చాలా వరకు తగ్గిస్తూ దొంగలను అలాగే మండలంలో పేకాటరాయల కు అసాంఘికంగా జనాలపై రౌడీ ఇజం చేస్తున్న వాళ్లకు పొలిటికల్ లో నాయకులకు పరిమితి విధిస్తూ అందరివాడుగా సేవలు కొనసాగిస్తున్న ఎస్ఐ గారికి పెబ్బేరు మండలం ప్రజలు సహృదయంతో కొనియాడుతున్నారు.

# మహిళల భద్రతకు భరోసా

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 18 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలో మరియు అత్యాచార బాధితులకు వైద్య, న్యాయ,సైకాలజికల్ సపోర్ట్ వంటి సేవలు ఒకే గొడుగు కింద అందిస్తున్న పోలీసు శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో నడుపుతున్న భరోసా కేంద్రము బాధితులు ఆర్థికంగా కూడా ఎదిగేందుకు సహాయ సహకారాలు అందిస్తుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ తెలిపారు.ఫోక్సో మరియు అత్యాచార కేసుల్లో ఉన్న ఎంతోమంది బాధితులకు అన్ని రకాలుగా భరోసా కేంద్రం అండగా నిలుస్తుంది అని అలాగే భరోసా సిబ్బంది బాధితుల యొక్క నివాస ప్రాంతాలను సందర్శించి వారి సాంఘిక ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలను భరోసా బాధిత సహాయ నిధి కింద 5 నుంచి పదివేల రూపాయల వరకు తక్షణ పరిహారం ఇవ్వడం జరుగుతుందని దానిలో భాగంగా ఒక గ్రామానికి చెందిన బాధితురాలికి వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని బాధితుల తక్షణ సహాయం నిధి కింద పీజీ కాలేజీ హాస్టల్ ఫీజు కట్టడానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ ఇవ్వడం జరిగింది. ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని స్వతగా తమ కాళ్లపై తాము ఆర్థికంగా ఆర్థికంగా నిలబడగలిగి మహిళ సాధికారతలో భాగం కావాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# పల్లెల్లో ఉన్న క్రీడాకారుల క్రీడా నైపుణ్యాన్ని సి.యం.కప్ ఎంతో దోహదపడుతుంది

**- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 18 (నిజం చెపుతాం)నవంబరు మాసంలో ప్రారంభం కానున్న సి.యం కప్ క్రీడా జ్యోతినీ వనపర్తి జిల్లాలో సంఘీభావ ర్యాలీగా శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానం నుండి ర్యాలీ నిర్వహించగా అదనపు కలక్టర్ జ్యోతి ఇన్చార్జి రతన్ కుమార్ బోస్ నుండి కాగడా అందుకొని ర్యాలీలో ముందు నడిచారు.ఈ సందర్భంగా అదనపు కలక్టర్ మాట్లాడుతూ నవంబర్ మొదటి వారంలో సి.యం కప్ క్రీడలు, గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో నిర్వహించడం జరుగుతుందని ఆ గెలుపొందిన క్రీడాకారులతో హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి క్రీడలు నిర్వహిస్తారని తెలిపారు.గ్రామాల్లో ఉన్న విద్యార్థుల క్రీడా సామర్థ్యాన్ని వెలికి తీసి ప్రపంచ స్థాయి విజేతలుగా నిలిపేందుకు ఈ క్రీడలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. అందువల్ల విద్యార్థులు తప్పకుండా క్రీడల్లో పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిఎస్పీ వేంకటేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు ఆటలు ఆడటం వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం, క్రీడా స్ఫూర్తి అలవడుతుందనీ తెలియజేశారు.సి.యం.కప్ క్రీడలను జిల్లాలోని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, ర్యాలీ ఇన్చార్జి లు గోకుల్,రతన్ కుమార్ బోస్,మధు,పి.ఈ.టి సురేందర్ తో పాటు క్రీడాకారులు,విద్యార్థులు భారీ సంఖ్యలో ర్యాలీ లో పాల్గొన్నారు.

# విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యం

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- కొనరావుపేట మోడల్ స్కూల్,జూనియర్ కాలేజీ ఆకస్మిక తనిఖీ**

**- మండల పరిషత్ కార్యాలయంలో ఆధికారులతో ప్రత్యేక సమావేశం**

కోనరావుపేట, అక్టోబర్ 18(నిజం చెపుతాం)ప్రభుత్వ విద్యాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.శుక్రవారం కొనరావుపేట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్,జూనియర్ కాలేజీ లను ప్రభుత్వ విప్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో,కాలేజీ లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో శుద్ధజల కేంద్రంలో ఇబ్బంది ఉందని తెలపగ దానిని పరిశీలించి నూతన ప్లాంట్ ఏర్పాటు చేస్తానని తెలిపారు.మోడల్ స్కూల్ కు బోర్ మోటార్,వంట గది షెడ్డు మంజూరు చేశారు.విద్యార్థుల సౌకర్యార్థం సరైన సమయానికి బస్సు లు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని పాఠశాల విద్యాలయం బాధ్యులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటూ బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పేర్కొన్నారు..

### స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి

మోడల్ స్కూల్ పరిసరాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను,కట్టెలను తొలగించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

### ఉత్తమ ఫలితాలు సాధించాలి

పాఠశాల కళాశాల విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు..పదవ తరగతిలో 10/10 సాధించాలని తెలిపారు.. 10/10 సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సన్మానం చేపిస్తానని తెలిపారు.



# అడ్వాన్స్ ఢ్ ట్రైనింగ్ సెంటర్‌లో స్పాట్ అడ్మిషన్లు

**- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 18 (నిజం చెపుతాం)ప్రభుత్వ ఐ.టి. ఐ కళాశాలలో ప్రస్తుతం బాగా డైమండ్ ఉన్న వృత్తి విద్యా కోర్సుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లు చేసుకోవాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఐ.టి. ఐ కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) నెలకొల్పి వాటిలో ప్రస్తుతం బాగా డిమాండు ఉన్న కోర్సులను ప్రవేశపెట్టింది. ఈ ఆధునిక వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు గాను శుక్రవారం రాష్ట్ర లేబర్ అండ్ ఎంప్లాయ్ మెంట్ ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యవంతమైన వృత్తి విద్యతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి నూతనంగా (6) కోర్సులను ప్రవేశ పెట్టిందన్నారు. వనపర్తి జిల్లాలో 1.మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ (40 సీట్లు), 2.మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్(24 సీట్లు), 3.బేసిక్ డిజైనర్ మరియు వర్చువల్ వెరిఫైయర్ మెకానికల్ (24 సీట్లు) 4. ఆర్టిసన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ (20 సీట్లు) 5. అడ్వాన్స్ సిఎంసి మిషన్ టెక్నీషియన్ (24 సీట్లు) 6. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్(40 సీట్లు) ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ లో బాగా డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులని, కోర్సును బట్టి ఒకటి లేదా రెండు సంవత్సరాల కోర్సులు ఉన్నట్లు తెలిపారు. కోర్సు పూర్తి అయిన వెంటనే ఉపాధి, ఉద్యోగ కల్పన కు ఈ ఆధునిక కోర్సులు ఎంతగానో ఉపయోగపడతాయని వీటిని అక్టోబర్ 30 లోగా భర్తీ చేయాలని గడువు పొడిగించారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ ప్రస్తుతం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ భవనం నిర్మాణం పూర్తి కానందున ప్రస్తుతానికి ఉన్న ఐ.టి.ఐ కళాశాలలో ఈ కొత్త కోర్సులను చదివించడం జరుగుతుందన్నారు. భవనం నిర్మాణం పూర్తి అయ్యాక అడ్వాన్స్ ట్రెయింగ్ సెంటర్ కు మార్చడం జరుగుతుందని తెలిపారు. కొత్త కోర్సుల పై విద్యార్థులకు విస్తృత అవగాహన, ప్రచారం కల్పించి వచ్చిన విద్యార్థులకు స్పాట్



అడ్మిషన్లు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ.టి. ఐ కళాశాల ప్రిన్సిపల్ కె. రమేష్ బాబు, ట్రైనింగ్ ఆఫీసర్ మొహమ్మద్ ఏహెతేస్ముల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించి “గెస్టు లెక్చరర్స్”కు న్యాయం చేయాలి

**- హైకోర్టు ఉత్తర్వుల మేరకు 1654 మంది జూనియర్ కళాశాల గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత ( ఎం. టీ. ఎస్) కల్పించాలి.**

**- 10 ఏండ్లుగా పనిచేస్తున్న గత ప్రభుత్వం కనీస గుర్తింపు ఇవ్వలేదు.**

**- రెగ్యులర్ ,కాంట్రాక్టు లెక్చరర్స్ తో సమానంగా పనిచేసిన శ్రమ దోపిడీకి గురైనాము.**

**- 5 నెలల పెండింగ్ వేతనాలు ను వెంటనే చెల్లించాలి.**

**- 72 పిరియాడ్స్ విధానాన్ని రద్దుచేసి 12 నెలల కన్సాలిడేట్ పే ఇవ్వాలి.**

**- గెస్ట్ లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నేత అయిల్ సదానందం గౌడు**

కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 18 ( నిజం చెపుతాం ):-తెలంగాణ రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో “త్రిమెన్ కమిటీ”



ద్వారా శాస్త్రీయబద్ధంగా ఎన్నికై గత 10 సంవత్సరాలుగా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న 1654 మంది గెస్టు లెక్చరర్లను హైకోర్టు జీవో నంబర్ 28131 /2023 ఉత్తర్వుల ప్రకారం ఎం. టి.ఎస్ (మినిమమ్ టైం స్కేల్ ) ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని గెస్టు లెక్చరర్స్ సంఘం రాష్ట్ర నాయకులు సదానందం గౌడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.హైకోర్టు ఆర్డర్ కాపీలను గౌరవ సియం రేవంత్ రెడ్డి ఆఫీసులో, తెలంగాణ ఉద్యమ రథసారథి ఎమ్మెల్సీ కోదండరాం సార్ కు, మంత్రులు శ్రీధర్ బాబు, సీతక్క , పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎంపీ మల్లు రవి , కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి కి హైకోర్టు ఆర్డర్ కాపిని అందజేశాము.మీ సమస్య న్యాయ బద్దమైంది మీకు ఖచ్చితంగా న్యాయం చేస్తామన్నారు.ఉమ్మడి పాలమూరు జిల్లాలోని...నాగర్ కర్నూల్ జిల్లాలో 15 కాలేజీల్లో 73 మందిపాలమూరు జిల్లాలో 13 కాలేజీల్లో 63 మంది వనపర్తి జిల్లాలో 12 కాలేజీలో 47మంది గద్వాల జిల్లాలో8 కాలేజీలో 35 మందినారాయణ పేట జిల్లాలో 8 కాలేజీలో 32 మంది ఉమ్మడి పాలమూరు జిల్లాలోని మొత్తం 56 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 242 మంది గెస్ట్ లెక్చరర్స్ విధులు నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలో405ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1654



మంది కలరు.కార్పొరేట్ కాలేజీలు దాటికి కుదేలైపోతున్న ప్రభుత్వ ఇంటర్ విద్యాసంస్థల్ని బలోపేతం చేయడానికి ఇంటర్ విద్యార్థి కార్ల సూచనలతో గత 10 సంవత్సరాల నుంచి ఇంటర్ విద్య వ్యవస్థలో అంకితభావంతో సమర్థవంతంగా పనిచేస్తు ప్రభుత్వ కళాశాలల బలోపేతానికి విద్యార్థుల సంఖ్య పెంచుతు ,రికార్డ్ స్థాయిలో ఇంటర్ రిజల్ట్స్ తెప్పించడములో గెస్టు లెక్చరర్స్ కృషి బలమైంది.గత ప్రభుత్వం గెస్ట్ లెక్చరర్స్ పై వివక్ష పూరితంగా వ్యవహరించింది. చాలిచాలీచాలని జీతంతో సంవత్సరంలో 7,8 నెలలు మాత్రమే జీతం ఇస్తు అనేక ఇబ్బందులకు గురిచేసింది . జీతాలు లేక జీవితాలు ముదుకు సాగక కుటుంబ భారంతో కొట్టుమిట్టాడుతు అభద్రతా భావానికి గురై వనపర్తి, వెల్దండ,మెదక్, కొల్లాపూర్ లో 5 మంది గెస్ట్ లెక్చరర్స్ మరణించడానికి కారణమైనది.ప్రస్తుత నేటి ప్రజా ప్రభుత్వము సి. ఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చక్కగా పాలిస్తు ప్రజలకిచ్చిన హామీలను నెరవేస్తుంది. ఎలక్షన్ లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారము అతిథి ఆధ్యాపకులను ఉద్యోగ భద్రత కల్పించి హైకోర్టు ఉత్తరం ప్రకారం ఎం. టి.ఎస్ గా మార్చాలని మేధావులు, విద్యావేత్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు పక్కా ప్రణాళికతో సన్నద్ధం కావాలి

**- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 18 (నిజం చెపుతాం)శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సంబంధించి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఒ సి సమావేశ మందిరంలో నిర్వహించిన సన్నాహక కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్ తో కలిసి పాల్గొన్నారు.ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు.ఈ సందర్భంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లకు, వ్యవసాయ శాఖ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,వనపర్తి జిల్లాలో 297 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 4 లక్షల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుత సీజన్ లో వరి గ్రేడ్ ఏ రకం ధాన్యానికి రూ.2320 , సాధారణ రకం ధాన్యానికి రూ.2300 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని అన్నారు.మరి కొద్ది రోజుల్లో రైతులు ధాన్యం తెచ్చే అవకాశం ఉండడంతో వారికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలతో సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. ధాన్యం బరువు కొలిచే యంత్రాలు, గోనె సంచులు, ధాన్యం వర్షానికి తడవకుండా టార్పాలిన్లు, రైతులకు తాగునీరు, తేమ కొలిచే యంత్రాలు వంటి అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ అనంతరం ఏ మిల్లుకు ట్రాన్స్ పోర్టు చేయాలనే అంశంపై అధికారులు ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన అనంతరం ట్యాబ్ ఎంట్రీ సహా ఇతర ప్రక్రియలు వేగంగా పూర్తి కావాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.సన్నాలను గుర్తించడంలో అవగాహన తప్పనిసరి.సన్న రకం వరి ధాన్యానికి సంబంధించి కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని



సూచించారు. సన్న రకానికి ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇస్తుందని, రైతులకు నష్టం కలగకుండా వాటిని సరిగా గుర్తించాలని చెప్పారు. ఆ తర్వాత సన్నాల గన్నీ బాగులను ప్రత్యేకంగా లోడ్ చేయాలని చెప్పారు. ప్రతి సంచి పై నెంబర్ తప్పనిసరిగా వేయాలన్నారు.సమావేశంలో పౌర సరఫరాల శాఖ డిఎం ఇర్ఫాన్, డిసీఓ ప్రసాద రావు, డిసీఎస్ఓ కాశీ విశ్వనాథ్, డిఆర్డిఓ పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, మార్కెటింగ్ అధికారి స్వరన్ సింగ్, సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు,ఐకేపీ, పీఏసీఎస్,మెప్మా సభ్యులు, రైస్ మిల్లర్లు,తదితరులు పాల్గొన్నారు.

# సప్తగిరి కాలనీలో ఉరివేసుకొని వ్యక్తి మృతి



రామగుండం అక్టోబర్ 18 (నిజం చెపుతా%శీ%) గోదావరిఖని సప్తగిరి కాలనీకి చెందిన సొన్నెలా రమేష్,తండ్రి రాజనర్సు 60 సంవత్సరములు. కులము మంగలి,ఇతడు గోదావరిఖని బస్టాండ్ దగ్గరలో ఒక టెలా పెట్టుకొని,అందులో కులవృత్తి అయిన సెలూన్ షాప్ నడిపించుకుంటాడు, రమేష్ గత కొంత కాలం నుండి విపరీతమైన త్రాగుడుకు అలవాటుపడినాడు,అలా తాగిన మైకంలో తేదీ:16 .10 .2024 రోజున,ఉదయం 6 గంటలకు ఇంట్లో నుండి బయటకి ఎవరికి చెప్పకుండా వెళ్ళినాడు. అప్పటినుండి రమేష్ కోసం అతని కొడుకు భరత్ వెతుకుతుండగా..తేదీ: 17.10.2024 రోజున,ఉదయం 8 గంటలకు సప్తగిరి కాలనీలోని,ఓపెన్ జిమ్ దగ్గర ఒక చెట్టుకు సన్నని వైరుతో ఉరివేసుకొని,వైరు తెగి కింద పడగా తలకు తీవ్ర గాయాలు కాగా.. వాకింగ్ కు వెళ్లే వారు చూసి,108 కు ఫోన్ చేయగా ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగా..అప్పటికే అతను చనిపోయినాడు.అని డాక్టర్లు తెలిపినారని,తన యొక్క తండ్రి రమేష్ త్రాగుడుకు బానిసై,త్రాగిన మైకంలో ఉరివేసుకొని చనిపోయినాడు.అని మృతుని కొడుకు భరత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని,దర్యాప్తు చేస్తున్నట్లు గోదావరిఖని వన్టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

# గోదావరి ఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన గోదావరిఖని ఎసిపి



రామగుండం అక్టోబర్ 18 (నిజం చెపుతా%శీ%) రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ గోదావరి ఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను,గోదావరిఖని ఎసిపి మడత రమేష్ సందర్శించి, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడం జరిగింది.అనంతరం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి,పోలీస్ సిబ్బంది పని తీరు,ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.అలాగే నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.శాంతి భద్రతల పరిరక్షణ గురించి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏ.సి.పి తెలిపారు.సిబ్బంది తో మాట్లాడి పోలీస్ స్టేషన్లో 5%ం% ఇంప్లిమెంటేషన్ మరియు వర్టికల్స్ విధానాన్ని అమలు చేయాలని,బ్లూ కోట్ విధులు,పెట్రో కార్ యొక్క విధులు, పిటిషన్ మేనేజ్-మెంట్ మరియు పోలీస్ స్టేషన్ యొక్క పనితిరును రిసెప్షన్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. క్రైమ్ వెహికల్స్,అబండెడ్ వెహికల్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీసులు విధుల్లో నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.పోలీస్ స్టేషన్ కి వచ్చే వారితో మర్యాదగా మెలాగలన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలగుండా గ్రామాల్లో గస్తీ పెంచాలన్నారు. అదేవిధంగా పాత నెరగాళ్లపై నిఘా ఉంచాలని,100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ..ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో బిట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని అన్నారు. సైబర్ నేరాలపై రోడ్డు భద్రత నియమలపై ప్రజలకు అవగాహన కల్పించాలని,పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు.గోదావరి ఖని టూ టౌన్ సి ఐ లు,ఎన్.ప్రసాదరావు, లింగమూర్తి,ఎస్.ఐ లు వెంకటకృష్ణ,ఫరీద్, సోనియా పాల్గొన్నారు.

# ఆగని చోరీలు.. ఆవేదనలో లారీల యజమానులు

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) అక్టోబర్ 18: భూపాలపల్లి జిల్లా కి నిత్యం ఎన్నో లారీలు ఇసుక తరలింపు కొరకు, బొగ్గు తరలింపు కొరకు వస్తూ వెళుతుంటాయి.. ఇదే అలుసుగా తీసుకున్న దొంగలు ఆగివున్న లారీల యొక్క బ్యాటరీ లను దొంగలిస్తున్నారు. ఎవ్వరూ ఎత్తుకెళ్తున్నారు అని అయోమయంలో యజమానులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత నెల రోజులుగా లారీలను స్థానిక అసోసియేషన్ వద్ద, ఆర్టీసి డిపో, పలు గనుల ప్రధాన గేట్ల వద్ద ఎక్కడ పెట్టినా లారీల బ్యాటరీలు చోరీలకు గురవుతున్నాయి. అలాట్మెంట్ అంతంత మాత్రంగా ఉన్న సమయంలో బ్యాటరీలు చోరీలకు గురికావడం పట్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి చోరీలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అదిరించి,బెదిరించి కూల్చివేతలు చేస్తామంటే ఊరుకునేది లేదు..



రామగుండం అక్టోబర్ 18 ( నిజం చెపుతాం) అదిరించి బెదిరించి కూల్చివేతలు చేస్తామంటే చూస్తూ..ఊరుకునేది లేదని,ఓల్డ్ అశోక్ థియేటర్ లీజ్ హోల్డర్ వేముల అశోక్,పులిపాక రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన, మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... కూల్చివేతల పేరుతో కొందరు విధ్వంశాలకు పాల్పడుతున్నారని,ఇది సరైన పద్ధతి కాదని, చట్టపరంగా వారు బాధ్యులు అవుతారని పేర్కొన్నారు.దీనిపై ఇప్పటికి పోలీసులు పట్టించుకోవడంలేదని, కూల్చివేసిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.రోడ్డు పక్కన ఉండే చిరు వ్యాపారస్తుల కరెంటు తీసివేసారని,కేసు కోర్టు పరిధిలో ఉన్నప్పుడు, ఇలా ఎలా కరెంటు తీసేస్తారని,వారు ప్రశ్నించారు.దీనిపై పెద్దపల్లి జిల్లాలో నీ కరెంటు, మునిసిపల్ వారితో పాటు, ఇతర అధికారులను సంప్రదిస్తే మేము కరెంటు తీసివేయమని ఎవరికి ఆదేశాలు జారీ చేయలేదని, మాకు ఎటువంటి సంబంధం లేదని తెలియజేసినట్లు వారు తెలిపారు.ఈ కూల్చివేతలకు సంబంధించి,కోర్టు పరిధిలో ఉందని,ఈ విషయంలో మేము జోక్యం చేసుకోమని అధికారులు తెలిపారని వారు అన్నారు.ఇప్పటికే తప్పు చేసిన ఎంతోమంది ఉన్నతాధికారులు, ఐ ఏ ఎస్, ఐ .పీ.ఎస్ లు జైలుకు వెళ్లిన సంఘటనలు చాలా ఉన్నాయని,కూల్చివేతలో పాల్గొనేవారు ఆ విషయం గుర్తుంచుకోవాలని వారు అన్నారు.కొందరు కావాలని దుష్టశక్తులను ఉసిగొలుపుతూ...ఈ కూల్చివేతలు చేస్తున్నారని మండిపడ్డారు.ఈ స్థలానికి సంబంధించి మేము కోర్టు తీర్పును గౌరవిస్తామని, చట్టానికి ఎవరు కూడా అతీతులు కారని వారు హితువు పలికారు.ఈ విలేకరుల సమావేశంలో జెవి రాజు,నీరటివీ శంకర్, శ్రీనివాస్,షకీర్ బాబా, తదితరులు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# రామగుండం పట్టణ సుందరీకరణ కోసం ప్రజలందరూ... సహకరించండి ఎమ్మెల్యే



రామగుండం అక్టోబర్ 18 (నిజం చెపుతాం) రామగుండం అభివృద్ధికి నగర ప్రజలు,రాజకీయ నాయకులు,మేధావులు, వ్యాపారస్తులు, సహకరించాలని చేయి, చేయి కలుపుకొని ముందుకు పోదామని, రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ రూడా ఏర్పడడానికి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, రామగుండం ఎమ్మెల్యే తెలిపారు.రామగుండం రూ డా ఏర్పడటం వల్ల రామగుండం మరింత అభివృద్ధి చెందుతుందని, చుట్టూ ఉన్న గ్రామాలు రూడ పరిధిలోకి వస్తాయని,రామగుండం కార్పొరేషన్ ప్రస్తుతం 50 డివిజన్లో నుంచి,60 డివిజన్లు చేసేందుకు ప్రయత్నాలు సైతం కొనసాగుతున్నాయని ఆయన అన్నారు.గత పాలకుల వల్ల ఈ ప్రాంతం బొందల గడ్డగా మారిందని, రోడ్ల వెడల్పు లేక, లైటింగ్ ఏర్పాటు చేయకుండా.. వినియోగదారులు, వాహనదారులు అనేక ఇబ్బందులకు గురైన సంఘటనలు చాలా ఉన్నాయని,ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రామగుండం అభివృద్ధి దిశగా మారుతుంది,అంటే కొందరు దుష్టశక్తులు ఓర్వలేక వ్యాపారులను రెచ్చగొట్టి,పోరాటాలు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.గత పాలకులతో రామగుండం బొందల గడ్డ గా మారింది.గత పాలకుల అసమర్ధత వల్ల రామగుండం అభివృద్ధి చెందాక ఈ ప్రాంతమంతా బొందలగడ్డగా మారి, వాయు కాలుష్యానికి దారితీసిందని, రామగుండం ప్రాంత ప్రజలకు ఆరోగ్య సమస్యలు,ప్రాణ నష్టం ఏర్పడిందని రామగుండ%శీ% నియోజకవర్గం అభివృద్ధి చేస్తుంటే,కొందరు ఓర్వలేక అభివృద్ధికి అడ్డుపడుతుందన్నారు. లక్ష్మీ నగర్ సుందరీకరణ కోసం 29 కోట్ల 50 లక్షలు హెచ్చించామని,రోడ్డు వెడల్పు, కొత్త రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,కొత్త కరెంట్ పోల్స్,సీసీ కెమెరాలతో...అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని అన్నారు.రానున్న రోజులలో లక్ష్మీ నగర్ మహర్దశతో సుందరీ కరణంగా ఏర్పడుతుందని పేర్కొన్నారు.రామగుండం అభివృద్ధికి వ్యాపారస్తులు సహకరించాలని, రామగుండం కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం రామగుండం అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని, ఈ ప్రాంత వాసులు అందరూ వ్యాపారస్తులు సహకరించాలని వారు కోరారు.నూతన మున్సిపల్ కాంప్లెక్స్ కు మోక్షం.. రామగుండం నూతన మున్సిపల్ కాంప్లెక్స్ నగరం నడిబొడ్డున 12 కోట్లతో ..70 విశాలమైన గదులను పైన కింద ఏర్పాటు చేశామని,గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉంటూ మందుబాబులకు అడ్డాగా మారిందని అన్నారు.స్థానిక అశోక్ నగర్ లోని మొబైల్ షాపులు,హోటల్స్,కూలర్ షాపులు,రోడ్డు వెడల్పులో తొలగించడం జరుగుతుందని,వారి భవిష్యత్తు కోసం వ్యాపారస్తులకు నూతన మున్సిపల్ కాంప్లెక్స్ కు తరలించి,వ్యాపారం చేసుకోవాల్సిందిగా కోరారు. ప్రధాన చౌరస్తా నుండి లక్ష్మీ నగర్ వరకు రోడ్డు వెడల్పు.. గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి సింగరేణి క్వాటర్స్, లక్ష్మీ నగర్,కళ్యాణ్ నగర్, అశోక్ నగర్,ఫ్లాట్ ఫారం పై బిజినెస్ చేసేవారు,కూరగా యల వ్యాపారులు, చిరు వ్యాపారులు,రామగుండం అభివృద్ధికి తోడ్పడాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కోరారు.

# పశువుల అక్రమ రవాణా వాహనాన్ని పట్టుకున్న ఏటూరునాగారం పోలీసులు.









**- వాహనాలు సీజ్,ఐదుగురిపై కేసు నమోదు చేసి,మూగజీవాలను గోశాలకు తరలింపు.**

ఏటూరునాగారం అక్టోబర్18 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరోమూడు రాష్ట్రాల సరిహద్దున ఉన్న ఏటూరునాగారం మండలంలోమీడియా చాటున ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 22 మూగ జీవాలను స్వాధీనం చేసుకొని ఐదుగురి పై కేసు నమోదు చేసి డీసీఎం, కారు సీజ్ చేయడం జరిగిందనిఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ వివరాలు వెల్లడించారు.తెల్లవారుజామున వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఎస్కార్ట్ వాహనంగా కారు అతివేగంగా వస్తుండడం దాని వెనకాల డీసీఎం వాహనం అతివేగంగా ఒకదాని వెనుక ఒకటి రావడంతో వాహనాలను ఆపి తనిఖీ చేయగా అక్రమంగా మూగజీవాలను తరలిస్తున్న ఐదుగురు వ్యక్తులు పట్టుబడ్డారు.

ఇందులో ప్రధాన వ్యక్తి ...

1.కన్నబోయిన శీను తండ్రి కొమరయ్య వయస్సు 35 సంవత్సరాలు కులం యాదవ్. వృత్తి రిపోర్టర్. సెల్ షాప్ నిర్వహణ చేస్తూ గత కొంతకాలంగా ఎలాంటి అనుమతులు లేకుండా మూగ జీవాల అక్రమ రవాణాకు పాల్పడుతూన్నాడు.

వాహనాలలో రాత్రిపూట మూగ జీవాలను తరలిస్తున్న క్రమంలో తన కారును ఎస్కార్ట్ వాహనంగా ముందు వెళ్తూ వాహనాలు దాటిస్తూన్నారు.7

2. ఆత్కూరి రవీందర్ తండ్రి చిన్ని. వయస్సు 29. సంవత్సరాలు. కులం ఎస్సీ మాదిగ. వృత్తి డ్రైవర్ గ్రామము.కమలాపురం మంగపేట మండలం. 3. ఇస్లావత్ కుమార్ తండ్రి వస్త్రమ్ వయస్సు 24 సంవత్సరాలు కులం లంబాడ. వృత్తి డ్రైవింగ్, గ్రామము దొడ్ల కొత్తూరు ఏటూర్ నాగారం

4. కొడాలి కృష్ణ తండ్రి సారయ్య వయస్సు 34 సంవత్సరాలు, కులం ఎస్సీ మాదిగ. గ్రామం జంగాలపల్లి. ములుగు. వృత్తి కూలి

5. ఉచిత శ్రీను తండ్రి కొమరయ్య. వయస్సు 22 సంవత్సరాలు కులం యాదవ్. వృత్తి డిగ్రీ విద్యార్థి పైన పేర్కొన్న వ్యక్తులు ముందు ఎస్కార్ట్ వాహనం నెంబర్ ఏపీ 16సీఏ3656 గలకారులో వెనుక డీసీఎం వాహనం, టీఎస్ 12వీటి 4046 గల వాహనంలో 22 మూగజీవాలనుఅక్రమ%శీ%గా తరలిస్తున్న విరి పై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవుఅక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా చూస్తూ ఊరుకునేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఏటూర్ నాగారం ఎస్సై తాజుద్దీన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు, ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ సూచనలతో ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి మూగజీవాలు, ఇసుక అక్రమ రవాణా, అసాంఘిక కార్యక్రమాలపై నిత్యం నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని.నిత్యం వాహనాల తనిఖీలుచేపడుతున్నామన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలతొ పాటు ఏటుర్ నాగారం మండలంలో సి సి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ములుగు జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎస్పీ శబరీష్ నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.చీకటి మాటున రాత్రులు కొంతమంది వ్యక్తులు అక్రమ సంపాదనకు అలవాటు పడి యూనిఫామ్ ధరించి ఇసుక లారీల వద్ద నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రిపూట సంచరిస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే తమకు తెలియదని అపోహలో ఉన్నారని, సీసీ కెమెరాలు నిఘా నేత్రాల ద్వారా నిత్యం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. జల్సాలకు అక్రమ సంపాదనకు అలవాటు పడి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలును సందర్శించిన డి.ఐ.జీ మాధారపు సంపత్ కుమార్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18,( నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా సబ్ జైలును తెలంగాణ జైళ్ల శాఖ డీఐజీ మాధారపు సంపత్ కుమార్, క్రవారంనాడుసందర్శించారు, సాధారణ తనిఖీల్లో భాగంగా వచ్చిన డీఐజీ సంపత్ కుమార్ కు వరంగల్ జిల్లా సబ్ జైళ్ల అధికారి విజయ్ డేనీ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జైలు అంతా కలియతిరిగారు. ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాలు, జైల్లో అమలు చేస్తున్న పద్ధతుల విషయాలను సబ్ జైలు జైలర్ మల్లెల శ్రీనివాసరావు డిఐజికి వివరించారు. జైల్లో పరిశుభ్రత, పచ్చటి వాతావరణం, ఖైదీల సంక్షేమం పట్ల డీఐజీ సంతృపి వ్యక్తంచేశారు.ఖైదీలసమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సబ్ జైలు అధికారులు డీఐజీ సంపత్ కుమార్ కు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జైలు ఉన్నతాధికారులు పట్టేం భిక్షపతి, సిటిజన్ ఫోరమ్ సభ్యులు శంతన్ రామరాజు,సదా నిరంజన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 24 25 సంగారెడ్డిలో జరుగు గోర్ మలవో భారీ బహిరంగ సభకు లక్షలాది మంది తరలి రండి.



**- ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో గోరుమల్లావో కరపత్రిక ఆవిష్కరణ.**

**- తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షుడు లావుడ్య మనోహర్ చౌహన్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18,( నిజం న్యూస్)ఆల్ ఇండియా గోర్ మళవో నవంబర్ 24,25 తెలంగాణ సంగారెడ్డి జిల్లాలో జరుగుతున్న భారీ బహిరంగ సభ కు లక్షలాది మంది తరలి రావాలి . తెలంగాణ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు లావుడ్యా మనోహర్ చౌహన్.హబూబాబాద్ నియోజకవర్గ కేంద్రంలో ఈరోజు ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆధ్వర్యంలో గోర్ మళ్లావో కరపత్రికను ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా తెలంగాణ ట్రైబల్ జర్నలిస్ట్ లు ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ చేసి మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గోర్ బంజారాలు పుట్టుకతోనే నాయక్ లు అని గోర్ జాతి ఐక్యత చాటుకోవాల్సిన అవసరం ఎంతో వుందని, గోర్ నాయకుల రాజ్యాధికారం కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని వారు అన్నారు.అన్ని రాష్ట్రాల నుండి గోర్ బంజారాలు ఈ సభకు హాజరు అవుతున్నారు,కాబట్టి తెలంగాణలోని యావత్ గోర్ బంజారాలు ఈ సభకు తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘ నాయకులు వివిధ రాజకీయ పార్టీ నాయకులు అందరూ నవంబర్ 24, 25, తారీఖున జరుగుతున్న, సేవలాల్ మహారాజ్ మహా బోగ్ గోర్ మలావ్ కి ప్రతి ఒక్క ఇంటి నుంచి కొంత బియ్యం శక్తి మేరకు కొంత డబ్బు పప్పు జరుగుతున్న, 20 రాష్ట్రాల గోర్ బంజారా లు మన తెలంగాణకి చుట్టం లాగా వస్తున్నారు. జాగ్రత్తగా ఏలాంటి ఇబ్బంది కలగకుండా చిత్తశుద్ధితో తిరిగి పంపించాల్సిన, అవసరం తెలంగాణ గోర్ ప్రజల మీద ఉంది ప్రతి ఒక్కరూ శక్తి మేరకు ముందుకు రావాలి, ఈ బహిరంగ సభను జయప్రదం, చేయాలని మా పూర్తి మద్దతు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. కావున ఈ మానుకోట జిల్లా నుండి అతి భారీగా గోర్ బంజారా ప్రజలు తరలి సంగారెడ్డి లో జరుగుతున్న, గోర్ సమ్మేళనం జయప్రదం చేసి గోర్ బంజారాల తాకత్ చూపెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ట్రైబల్ జర్నలిస్టు అధ్యక్షుడు లావుడ్యా మనోహర్ చౌహాన్. టీటీడబ్ల్యూజేఏరాష్ట్ర నాయకులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్ , టీటీడబ్ల్యూజేఏ కార్యదర్శి సీతారాం నాయక్ గోర్ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ సురేష్ , టిటిడబ్ల్యూజేఏ సభ్యులు ఇస్లావత్ రాజేందర్,జర్నలిస్ట్ మోహన్ నాయక్ బంజారా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్ట్ సక్రాంనాయక్ కు పదివేల ఆర్థిక సహాయం

**- కిసాన్ పరివార్ సంస్థ సీఈవో డాక్టర్ వివేక్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 18,( నిజం న్యూస్)కష్టంలో, సంతోషంలో ప్రజలకు తోడుగా ఉంటా నిజాయితీకి నిలువెత్తు రూపం సాయం చేయడంలో ముందుండే వ్యక్తి.కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్, వివేక్, వైద్యపరంగా సహకరిస్తామని హామీఇచ్చిన కిసాన్ పరివార్ సంస్థ సీఈఓ డాక్టర్ వివేక్, స్వతహాగా వైద్యుడు కావడంతో సక్రాంనాయక్ మెడికల్ రిపోర్ట్ లను పరిశీలించి హైదరాబాద్ లోని వైద్యులతో ఫోన్ లో మాట్లాడిన కిసాన్ పరివార్ సిఈఓ డాక్టర్ వివేక్.హైదరాబాద్ ఆసుపత్రికి వచ్చిన సందర్భంలో తనకు ఫోన్ చేస్తే కిసాన్ పరివార్ పక్షాన మెరుగైన వైద్యసహాయం అందేలా చూస్తామని హామీ ఇచ్చి, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పిన డాక్టర్ వివేక్.

# కాషాయి కరణ విద్యా విధానంకై కేంద్రం కుట్రల లను తిప్పి కొట్టాలి




రామగుండం అక్టోబర్ 18 (నిజం చెపుతాం)అర్థ శతాబ్ది జిల్లా సభ లో పీ డీ ఎస్ యు మాజీ నాయకులు ఐ.కృష్ణ మూడోసారి కేంద్రంలో అధికారం లోకి వచ్చిన నరేంద్ర మోదీ సర్కార్ విద్యా విధానంలో కాషాయికరణని జొప్పించి, పర్యవసానంగా రాజ్యాంగాన్ని రద్దుచేసి,మను ధర్మ శాస్త్రాన్ని ప్రవేశపెట్టాలని కుట్రలకు తెర లేపుతున్నారని పూర్వ ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం పి డి ఎస్ యు నాయకులు ఐ,కృష్ణ స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని లోని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో ..పి డి ఎస్ యు అర్థ శతాబ్ది జిల్లా సభను నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ మాట్లాడుతూ... నేడు దేశంలో కొనసాగుతున్న విద్య మనిషి నిజ జీవితంలో ఏమాత్రం ఉపయోగపడడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఉస్మానియాలో 1972లో జార్జిరెడ్డి స్థాపించిన పి.డి.ఎస్.యూ.గత 50 ఏళ్లుగా అలుపెరుగని పోరాటాలు చేస్తూ, విద్యార్థులకు అన్ని రకాలుగా అండగా నిలుస్తుందన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు కోసం,స్కాలర్ షిప్పుల విడుదల కోసం, ఐ.టి.ఐ.కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీల సాధన కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేసిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పి.డి.ఎస్.యూ. ముఖ్య పాత్ర పోషించిందనీ,ఆ పోరాటాల్లో ఎన్నో అక్రమ కేసులను, నిర్బంధాలను అనుభవించిందన్నారు. అనేక మంది విద్యార్థి నాయకులు విలువైన ప్రాణాలు సైతం అర్పించారనీ,తన 50ఏళ్ల చరిత్రను గుర్తు చేసారు.ప్రస్తుత విద్యార్థి సంఘాలు ఆనాటి జాజిరెడ్డి అందించిన స్ఫూర్తితో ఈనాటి పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీ డీ ఎస్ యు మాజీ నాయకులు కృష్ణస్వామి,సాలగామ మల్లేశ్,శ్రీనివాసరెడ్డి, ఈ నరేష్,బి.అశోక్, ప్రస్తుత పి డి ఎస్ యు జిల్లా నాయకులు బడికెల ప్రసన్నకుమార్, వంశీ,సోయల్,సాయి కృష్ణ,రాజ్ కుమార్, రాకేష్,ప్రణీత్,స్థానిక నాయకులు బి. ఆనంద్,ఎడ్ల రవికుమార్,ఎం దుర్గయ్య,జనగాం రాజన్న, కాంపెల్లి మల్లేష్.లతో పాటు ప్రస్తుత,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మద్యం జోరు బెల్టు ఫుల్ ... సిండికేట్ దందా

ఊర్కొండ న్యూస్18 నిజం చెబుదాం: ఉరుకొండ మండలం మద్యం ఏరులై పారుతోంది. మద్యం విక్రయాల లక్ష్యంగా.తాగునీటి నల్ల లాగా గ్రామాలలో పదుల కొద్దీ బెల్టు షాపులు.. ఆటోలలో కార్లలో మద్యం సరఫరా నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం : ఊరుకొండ మండలంలోని మద్యం ఏరులై పారుతోంది. మద్యం విక్రయాల లక్ష్యంగా గ్రామాలలో బెల్ట్ షాపులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. గ్రామాలలో వందలాది బెల్టుషాపులు కనీవినీ ఎరుగని రీతిలో గ్రామాలలో వెలిశాయి. దీంతో గ్రామాలలో మత్తులో జోగుతున్న అన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. ఊరుకొండ మండలంలో జోరుగా బెల్టుషాపుల దందాను సాగిస్తున్నారని విమర్శలు లేకపోలేదు. ఇంటింటికీ తాగునీరు నల్ల లాగా ప్రతి గ్రామాలలో పదుల కొద్దీ బెల్ట్ షాపులు వెలువడడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.






## వైన్ షాపులకు బెల్ట్ షాపులు లింకు..

ఊరుకొండ మండలంలో మద్యం వ్యాపారం జోరుగా సాగేందుకు వైన్ షాప్ బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. బెల్టుషాపులను ఆదాయ వనరుగా చేసుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇందులో ఎక్సైజ్ అధికారులు మిన్నక ఉండడంతో మద్యం షాపు ఓనర్ లకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి. మండలంలో మద్యం షాపులకు లింకుగా బెల్టుషాపులను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో మునుపెన్నడూ లేని విధంగా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాలలో బెల్టు షాపుల దందా యదేచ్ఛగా సాగుతోంది.ప్రజల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న బెల్టుషాపులను నిర్మూలించాల్సిన అధికారుల చోద్యంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## ఆటోలు కార్లతో మద్యం సరఫరా..

మద్యం వ్యాపారం లాభదాయకంగా సాగేందుకు .వైన్ షాపులకు అనుబంధంగా వెలసిన వందలాది బెల్టు షాపులకు చర్చనీయాంశంగా మారింది. ఒక్కో వైన్ షాప్‌కు అనుసంధానంగా పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు ఉన్నాయి. బెల్టు షాపులకు ఓనర్లే ప్రత్యేకంగా ఆటోలు కార్లు మద్యాన్ని సరఫరా తీసుకుంటున్నారు. దీంతో బెల్టుషాపులు మద్యం విక్రయాలు 24 గంటలు తలమునకలై ఉన్నాయి. వైన్ షాపుల కంటే బెల్టుషాపుల ద్వారానే మద్యం విక్రయాలు ఊరుకొండ మండలంలో అధికమయ్యాయి. వైన్ షాపుల మద్యం విక్రయాలు నిబంధనల మేరకు సాగుతుంటే, బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు మాత్రం నిరంతరాయంగా మారాయనంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తోంది. బెల్టు షాపులను ప్రోత్సహించడమే పెద్ద నేరమైన నప్పటికీ, వైన్ షాపు మరో అడుగు ముందుకేసి మద్యాన్ని బెల్టు షాపులకు సరఫరా చట్టాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తున్నారన్న విమర్శలు పెల్లుబికుతున్నాయి. ధనార్జనే ధ్యేయంగా బెల్టుషాపులను ప్రోత్సహిస్తున్న వైన్ షాపు లపై ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## గ్రామాలలో బెల్టుషాపుల కలకలం...

మండలంలో ఆయా గ్రామాలలో అక్రమంగా వెలసిన బెల్ట్ షాపులు పచ్చని సంసారాల్లో నిప్పులు పోస్తున్నాయి. ప్రశాంతంగా ఉన్న కుటుంబాల్లో బెల్టు షాపులు అశాంతిని రేపుతున్నాయి. అందుబాటులో బెల్ట్ షాపులు ఉండడంతో మద్యానికి బానిసవుతున్నారు. దీంతో కుటుంబాల్లో గొడవలు, కలతలు నిత్యకృత్యమయ్యాయి.. వీధుల్లోనే బెల్టు షాపులు మద్యాన్ని కుమ్మరిస్తున్నాయి. మద్యం కళ్ళముందే అందుబాటులోకి రావడంతో పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ మద్యానికి బానిస అవుతున్నారు. అంతేకాకుండా బెల్టు షాపు ఓనర్లు మద్యం విక్రయాలను తమ ఇష్టానుసారంగా సాగిస్తున్నారు. రాత్రిళ్లు మద్యం విక్రయాలను అధిక ధరలకు అమ్ముతున్నారు. ఆ సమయంలో వైన్ షాపులు మూసి ఉండడంతో ఇదే అదునుగా ఎక్కువ ధరకు మద్యాన్ని అమ్ముతున్నారు. కుటుంబాల వినాశనానికి కారణమైన బెల్టుషాపులను రద్దు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా తమ ఆదాయం రెట్టింపు కోసం బెల్టుషాపులను ప్రోత్సహిస్తున్న వైన్ షాపు పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బెల్టుషాపులను అనుబంధంగా ఏర్పాటు చేసుకున్న వైన్ షాప్‌లను సీజ్ చేయాలని కార్మిక కుటుంబాలు అధికారులను కోరుతున్నాయి. అంతేకాకుండా బెల్టుషాపుల దందాకు అవకాశం ఇస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ ప్రధానంగా వినిపిస్తుంది.

# డిగ్రీ కళాశాలలోని పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

### -బి.యస్.ఫ్. ఐ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు టోక్రె సుజాత




భైంసా, అక్టోబర్ 18 (నిజం చెపుతాం )రాష్ట్రంలో గత మూడు ఏళ్ల నుండి రూ. 6వేల కోట్లకు పైగా పెండింగ్లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలని బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్మల్ జిల్లా అధ్యక్షురాలు టోక్రె సుజాత శుక్రవారం అన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలని అన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలలో ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారని, కళాశాలలో పని చేస్తున్న లెక్చరర్లకు జీతాలు ఇవ్వలేక సతమతమవుతున్నారని, కళాశాల భవనాల అద్దెలు చెల్లించకపోతున్నారని, కళాశాలలు మూసివేసుకునే పరిస్థితి వస్తుందని దాని ద్వారా విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని వెంటనే స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజల వద్దకే పాలన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

### - ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాలను పేదలకు చేర్చడమే మా లక్ష్యం. మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి

### - సీఎం ఆర్ చెక్కులు వచ్చిన ప్రతి ఇంటికి వెళ్ళి లిఅందచేశాం. యూత్ అధ్యక్షులు పూదారి రమేష్



వెల్గటూర్ అక్టోబర్ 18(నిజం చెపుతాం )ప్రభుత్వ విప్,ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు వెల్గటూర్ మండలంలోని కిషన్ రావు పేట గ్రామానికి సంబంధించిన 4 లబ్ధిదారులకు గాను 90000 రూపాయలు మంజూరు కాగా, ఈ రోజు బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూదరి రమేష్ ఆద్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు అందజేశారు.ప్రజా సంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దుంపట సత్యం, గ్రామ యుత్ అధ్యక్షులు కుసవినోద్ కుమార్ , అన్నమనేని సత్యనారాయణరావు, సప్ప తిరుపతి, జినుక రాజయ్య, కల్లు చంద్రయ్య, ఇంజపూరి సూదులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగీతంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం అక్టోబర్ 18 (నిజం చెపుతాం న్యూస్) మహమ్మద్ నగర్ మండలంలోని గుణ్కల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సింగీతం గ్రామంలో డైరెక్టర్ కలకొండ సిద్ధిరాములు ప్రారంభించడం జరిగింది కొనుగోలు కేంద్రంలో నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి సన్నాలకు 2300 దొడ్డు రకం కు 2320 అలాగే సన్నాలకు 500 రూపాయలు బోనస్ అదనంగా పొందాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని దళాలను నమ్మి మోసపోవద్దని అన్నారు రైతులు రఫీ కాజా కిష్టారెడ్డి గంగాధర్ సేట్ విట్టల్ తదితర రైతులు పాల్గొన్నారు

# కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పిఎసిసి చైర్మన్




కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం అక్టోబర్ 18 (నిజం చెపుతాం న్యూస్ ) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ జాకోర సంఘ అధ్యక్షులు బి దశరథ్ గారు ఈరోజు సొయా ధాన్యపు కొనుగోలు కేంద్రం పైడిమల్ లో మరియు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు జాకోర, జలాలపూర్, పైడిమల్ లో ప్రారంభించడం జరిగింది కొనుగోలు కేంద్రంలో నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి సొయా విత్తనాలకు క్వింటాకు 4892/- మద్దతు ధర మరియు వరికి సన్నలకు 2300/- దొడ్ల కు 2320/- రూ అలాగే సన్నలకు 500/- రూపాయలు బోనస్ అదనంగా పొందాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గఫార్ గారు, డైరెక్టర్లు కన్న శంకర్, బంజ గంగారం, జి విష్ణు గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ బజ్యానాయక్, కిషన్, సంతోష్,వేణు, వెంకట్ గౌడ్, హన్మగౌడ్,గద్దె హన్మాండ్లు, పిట్ల సాయిలు మరియు రైతులు మరియు ఏఈఓ సుధీర్,శ్రావణి సంఘ సిబ్బంది పాల్గొనడం జరిగింది

# పేదలను అన్ని రంగాలలో ఆదుకుంటా

### - కౌన్సిలర్ బాధావత్ రవి నాయక్.



మహేశ్వరం ,అక్టోబర్ 18 నిజం, న్యూస్ ప్రతినిధి: పేదలను అన్ని రంగాలలో ఆదుకొని వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని కౌన్సిలర్ బాధావత్ రవినాయక్ అన్నారు. గురువారం భాష గూడ తండాకు చెందిన నరేష్ కు 30 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందజేయడానికి ప్రజాసేవలో ముందు ఉంటానని ఆయన పేర్కొన్నారు. వార్డు అభివృద్ధితోపాటు తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రజలకు ఎన్నో సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ వార్డు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అండదండలతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి పరిచానని ఆయన వెల్లడించారు. పేదల ఆరోగ్యమే మహాభాగ్యంగా భావించి సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. గత 15 సంవత్సరాలుగా పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ముందున్నానని ఆయన తెలిపారు.ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# టీబి వ్యాధులకు అవగహన సదస్సు

### - ముఖ్యఅతిథిగా కమిషనర్ చీమ వెంకన్న మున్సిపల్ చైర్మన్ నరేందర్ హాజరు..



షాద్ నగర్ అక్టోబర్ 18(నిజం చెపుతాం )షాద్ నగర్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి స్థానిక మెప్మా వారి సహకారంతో స్వయం సహాయక బృందం రిసోర్స్ పర్సన్క మరియు వారి కుటుంబ సభ్యులకు వివిధ కంపెనీలో పని చేసే ఉద్యోగులకు మున్సిపల్ కార్యాలయం లో టిబి మరియు ఛాతి ఎక్రే పరీక్షలు ఐ యాం ఫర్ టీబీ ప్రాజెక్ట్ ప్రతినిధులతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ చీమ వెంకన్న మున్సిపల్ చైర్మన్ నరేందర్ విచ్చేసి వారికి టీబి పట్ల అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టీబి అలర్ట్ ఇండియా ప్రతినిధులు ఫీల్డ్ ఆఫీసర్ ఎస్ వినోద్ కోఆర్డినేటర్ పద్మ %చీజ్బూ% స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రజా పాలన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించండి

### - జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్.



మహేశ్వరం, అక్టోబర్ 18 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి:ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ అన్నారు. శుక్రవారం పెద్ద పులి నాగారం, ఏనుగు చెరువు తండాలో ప్రజా పాలనలో వచ్చిన డ్రైనేజీ ఇతర సమస్యలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను దశలవారీగా పరిష్కరించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్క దరఖాస్తులను ఆన్లైన్ లో పొందుపరిచి వాటన్నిటినీ పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. అనంతరం గ్రామపంచాయతీ కంపోస్ట్ షెడ్డు ను, కార్యాలయంలో పలు రికార్డులను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజ రెడ్డి, సెక్రటరీ జానయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ లను విడుదల చేయాలి

### - ఏబీవీపీ నగర కార్యదర్శి కుర్వ మహిపాల్



చేవెళ్ల, అక్టోబర్ 18 (నిజం చెపుతాం న్యూస్) :పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ ఫీజులను వెంటనే విడుదల చేయాలని చేవెళ్ల ఏబీవీపీ నగర కార్యదర్శి కుర్వ మహిపాల్ డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి నిధుల విడుదల లేక రూ.ఎనిమిది వేల కోట్ల బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు, ప్రైవేట్ కళాశాలల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా రీయింబర్స్‌మెంట్‌పై మాట దాటవేస్తూ కాంట్రాక్ట్ పద్ధతిలో చెల్లింపులు అంటూ నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాపాలన చేస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తుంటే పోలీసులతో అణచివేయాలని చూస్తున్నారన్నారు. స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ లను వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏబీవీపీ విద్యార్థి నాయకులు కిషోర్, విజయ్, ప్రశాంత్, శివ కుమార్, అఖిల, ప్రవలిక, సంధ్య, పావని, భాను తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు రెండు పడక గదుల ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం అక్టోబర్ 18 (నిజం చెపుతాం న్యూస్) బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీర్కూర్ మండలం మల్లాపూర్ గ్రామస్థులు 40 మంది రెండు పడకల గదుల లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు, అగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు గారు,సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మరియు బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, రెండు పడక గదుల లబ్ధిదారులు పాల్గొన్నారు

# నిరుపేద వడ్డెర ఎంబీబీఎస్ విద్యార్థులకు అండగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

### - అభినందించిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18( నిజం చెబుతాం)అత్యంత వెనుకబడ్డ వడ్డెర కులానికి చెందిన విద్యార్థులు ఎంబీబీఎస్ సీటు సాధించారు.చిలుక నగర్ డివిజన్ కి చెందిన ఓర్సు నందిని తండ్రిఈరయ్య కాప్రా డివిజన్ కి చెందిన కుంచం గీత కృష్ణ తండ్రి నర్సయ్య ఎంబీబీఎస్ సీటు పొందారు.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి ,కార్పొరేటర్లు దేవేందర్ రెడ్డి , ప్రభుదాస్ , బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, సాయి జెన్ శేఖర్ , గంధం నాగేశ్వర్ రావు ,వడ్డెర సంఘం నాయకులు బోదాసు లక్ష్మి నారాయణ, బోదాసు నరేష్, ఓర్సు పెండయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి నిజమైన స్వాతంత్ర్యం పేదరిక నిర్మూలన

### - బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 ( నిజం చెపుతాం ) :- ప్రపంచ పేదరిక నిర్మూలన దినోత్సవ సందర్భంగా ప్రభుత్వాలకు విన్నపం ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశం లో జనాభాలోసగం కంటే కూడా అత్యధిక పేదరికం కలిగిన దేశం మన భారతదేశం. పేదరికం పోవాలంటే ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలి. పేదరికం పోవాలంటే నాణ్యమైన ఉచిత విద్య అందించాలి. ఉచిత నాణ్యమైన వైద్యం అందించాలి. చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. సమాజంలో అసమానతలు పోవాలి. పేదరికం పోవాలంటే పేదలకు వెనుకబడిన వర్గాలకు వ్యాపార రంగంలో పెట్టుబడులు అందించాలి. ప్రభుత్వాలు పేదరికం పోవాలంటే పేదలు ధనికుల మధ్య తేడాలు పోవాలి. అందరికీ గౌరవం దక్కాలి. ప్రభుత్వాలు పేదల పట్ల చిత్తశుద్ధితో అనేక పథకాలు ఆవిష్కరించి పేదల అభివృద్ధికి దోహదపడాలని అన్నారు.

# నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు స్వాగతం తెలుపుతూ సన్మానించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 ( నిజం చెపుతాం ) : – శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలో స్థానిక పేద ప్రజల పిల్లలు చదువుకు దూరం కావద్దనే సంకల్పంతో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్పర్సన్ శ్రీమతి రాగం సుజాత యాదవ్, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తమ సొంత ఖర్చులతో ఎంపిపిఎస్ పాఠశాలను నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత పేద ప్రజల పిల్లలు బాల బాలికలు విద్యను అభ్యాసించాలని 2016 సంవత్సరంలో అందుబాటులోకి తీసుకొచ్చారు. 2016 సంవత్సరములో 8 మంది విద్యార్థులతో ప్రారంభమైన పాఠశాల ప్రస్తుతం సుమారుగా 450పైచిలుకు విద్యార్థులు విద్యనభ్యాసిస్తున్నారు. కార్పొరేటర్ చొరవతో తన సొంత ఖర్చులతో ఉపాధ్యాయులకు నెలసరి వేతనాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం తరుపున ఉపాధ్యాయులు లేక విద్యార్థులకు మెరుగైన విద్య అందించలేకపోతున్నాము అనే ఆలోచనతో ప్రభుత్వ ఉపాధ్యాయుల కొరకు గత కొన్ని ఏళ్ళుగా ప్రయత్నించడం జరిగిందని ఇటీవలే విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకుల మురళి గారిని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలసి ఉపాధ్యాయులను నియమించుట కొరకై వినతి పత్రం అందచేయగా వారు సానుకూలంగా స్పందించి పై అధికారులకు వివరించగ 24గంటల్లో ప్రభుత్వం తరుఫున ఆరుగురు ఉపాధ్యాయులను నియమించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గౌరవ సీఎం రేవంత్ రెడ్డికి, విద్యా కమిషన్ ఛైర్పర్సన్ ఆకునూరి మురళి కి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్పొరేటర్ సంతోషం వ్యక్తం చేస్తు పేద కుటుంబాలకు చెందిన బాల బాలికల చదువు కొరకు నా వంతు కృషి ఎల్లపుడు ఉంటుందని అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఎంపీపీఎస్ పాఠశాల ఉంటుందని విద్యార్థులు మంచి మార్కులతో పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులు చదువుతున్నారని అన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు జిల్లా పరిషత్ పాఠశాలలో కలిసినప్పుడు ఆంగ్ల భాషలో ప్రావీణ్యత కనపరుస్తూ మాట్లాడడం గర్వంగా ఉందని అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన స్థాయి కి ఎదగాలని ఐఏఎస్, ఐపీఎస్, లాయర్, ఇంజనీర్ అవ్వాలని ఆకాంక్షించారు. హెచ్ ఎం గంగాధర్ మాట్లాడుతూ.. శేర్లింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, పెద్ద మనసుతో ఈ ప్రాంత పేద ప్రజల పిల్లలు చదువులకు దూరం కావద్దని తమ సొంత ఖర్చులతో సుమారుగా 50 లక్షల రూపాయలతో పాఠశాలను అందుబాటులోకి తెచ్చినందుకు గర్వపడుతూ ప్రైవేటు పాఠశాలకు దీటుగా విద్యాబోధనలు విద్యార్థులు అభ్యసిస్తున్నారని కార్పొరేటర్ గారు ఎల్లప్పుడూ ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్నారని అన్నారు. నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తమ శక్తివంచన లేకుండా విద్యార్థిని విద్యార్థులకు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుటకై ఉన్నతమైన విద్యాబుద్ధులను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం గంగాధర్ రావు, స్కూల్ మానేజ్మెంట్ కమిటీ ఛైర్మెన్ బస్వరాజ్, వైస్ ఛైర్మెన్ సుమలత, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేశ్వర్లు, అశ్రఫ్, నూతన ఉపాధ్యాయులు పాండురంగ రావు, మౌనిక, మాధవి, విజయ, పూజిత, వనిత, స్థానిక వాసులు సారయ్య గౌడ్, యోగి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ని కలిసిన బీఆర్ఎస్ యువ నాయకుడు మరబోయిన రవి యాదవ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 18 ( నిజం చెపుతాం ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం లో మా యువ నాయకుడు మరబోయిన రవి యాదవ్ గొంతెత్తి కేటీఆర్ తో ముచ్చటించడం జరిగింది రాబోయే ఎన్నికలలో బయటి వారికి సీట్లు ఇవ్వకూడదని వాళ్లని ప్రోత్సహిస్తే మన ఆర్కేపూడి గాంధీ లాగా పార్టీల మారుతారు మన వెనుక ఉండి వెన్నుపోటు పొడుస్తారు మన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడైనా ముందంచు చర్య తీసుకోవాలని సూచించారు. మంచైనా చెడైనా మనలో ఒక లీడర్ ని మనందరికీ తోడుగా ఉండే నాయకుడిని మనమే ఎంచుకొని వాటిని ముందుకు నడిపిద్దామని కేటీఆర్ కు చెప్పుకొచ్చారు . ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదవ్, సాయి నందన్ ముదిరాజ్, మల్లేష్ గౌడ్, చారి, రాజు, నరసింహ, జమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా మాడ్గుల మండలానికి15 మంది ఉపాధ్యాయుల ఎంపిక

### - మండల విద్యాధికారి సర్దార్ నాయక్..



మాడ్గుల అక్టోబర్ 18 (నిజం చెపుతాం):మాడ్గుల మండలానికి 2024 సం //రం డీఎస్సీలో నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులలో 15 మందిని విద్యాశాఖ అలర్ట్ చేయగా 13 మంది ఉపాధ్యాయులు గురువారం విధులలో చేరినట్లు మండల ఇన్ చార్జ్ విద్యాధికారి సర్దార్ నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు నెల్లికొండ తాండ ప్రాథమిక పాఠశాలకు ఒకరు,నర్సంపల్లి ప్రాథమిక పాఠశాలకు ఒకరు,పెద్ద మాడ్గుల ప్రాథమిక పాఠశాలకు ఒకరు,ప్రాథమిక పాఠశాల రామదుద్యాలకు ఒకరు,ప్రాథమిక పాఠశాల దొడ్లపహాడ్ కు ఒకరు,అందుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లాంగ్వేజ్ పండిట్( తెలుగు)ఒకరు,అవురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ( సోషల్)ఒకరు,ఆర్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ముగ్గురు(స్కూల్ అసిస్టెంట్ బయాలజీకల్ సైన్స్,స్కూల్ అసిస్టెంట్ సోషల్,పిఇటి),ఇర్విన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఒకరు(లాంగ్వేజ్ పండిట్ తెలుగు), కలకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నలుగురు ( లాంగ్వేజ్ పండిట్ తెలుగు,స్కూల్ అసిస్టెంట్ బయాలజికల్ సైన్స్,స్కూల్ అసిస్టెంట్ సోషల్,పిఇటి),కలకొండ లాంగ్వేజి పండిట్ తెలుగు, ఆవురుపల్లి స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఇద్దరు మినహా 13 మంది వీధులలో చేరినట్టు ఆయన తెలిపారు. నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించి మంచి గుర్తింపు పొందాలని వారికి సూచించినట్టు మండల విద్యాధికారి సర్దార్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇర్విన్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్వతాలు,మాడ్గుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## మాడ్గులలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

### - మండల కేంద్రానికి ఏడు కోట్ల 75 లక్షల నిధులు మంజూరు పట్ల నాయకుల హర్షం..



మాడ్గుల అక్టోబర్ 18(నిజం చెపుతాం)బీమాడ్గుల మండల కేంద్రానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడు కోట్ల 75 లక్షలు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే,ఎంపీ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ మిద్దె రాములు,సూదిని శరత్ రెడ్డి, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, నాయకులు పల్లె జంగయ్య గౌడ్, ఎమ్మె శ్రీనివాస్ కురుమ, గౌని అరవింద్ గౌడ్, నరసింహ్మా , డాక్టర్ విజయ్, కిరణ్, జడల అంజయ్య,పులి కంటి మైసయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు నిధుల మంజూరు పట్ల హర్ష వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు



మాడ్గుల అక్టోబర్ 18 (నిజం చెపుతాం)బీమాడ్గుల మండల కేంద్రములో గత పది సంవత్సరాలుగా అస్తవ్యస్తంగా తయారైన అంతర్గత మురుగు కాల్వల కొరకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పిసిసి కార్యదర్శి సూదిని రాంరెడ్డి, గ్రామ పెద్దలు సూదిని పద్మారెడ్డి గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి సమస్యను వివరించి, నిధులు మంజూరు చేయాలని కోరగా అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి అంతర్గత మురుగు కాల్వల నిర్మాణం కోసం 7.75 కోట్లు మంజూరు చేయడం జరిగింది.మురుగు కాలువల శాశ్వత పరిష్కారం కోసం నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ,సూదిని రాంరెడ్డికి,పద్మారెడ్డి, మాడుగుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, కాంగ్రెస్ యువ నాయకులు సూదిని శరత్ రెడ్డి, డాక్టర్ విజయ్ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దేశంలో కార్మిక వర్గంపై ప్రభుత్వాల యాజమానుల అణచివేత దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదాం

టేకులపల్లి . అక్టోబర్ 18 ( నిజం చెపుతాం న్యూస్)దేశంలో కార్మిక వర్గంపై ప్రభుత్వాల యాజమానుల అణచివేత దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదాం అని ఐఎఫ్టియు మండల కమిటీ కార్యదర్శి జరుపుల సుందర్, తెలంగాణ మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలెం వెంకన్న అన్నారు. శుక్రవారం కేఓసి బాడీ బండ్ల జంక్షన్ వద్ద టి యు సి ఐ లో ఐ ఎఫ్ టి యు విలిన మహాసభ కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గంపై ప్రభుత్వాల యాజమానుల అణచివేత దోపిడీ పెరుగుతున్నది కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయని, ఆర్థిక దోపిడీయె కాకుండా మతోన్మాద దృక్పథంతో పాసి స్టు విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నదని, కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నదని, కార్మిక వర్గ ఐక్యతకు సమిష్టి ఉద్యమానికి దేశవ్యాపిత సంఘ నిర్మాణానికి ఐఎఫ్టియు పరితపించిందని అన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలతో కొనసాగే దేశవ్యాపిత కార్మిక సంఘం కోసం అన్వేషించి తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, బెంగాల్, బీహార్, ఢిల్లీ, పంజాబ్ తదితర 14 రాష్ట్రాలలో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టి యు సి ఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) 14 రాష్ట్రాల్లో పని చేస్తుందని, ఐఎఫ్టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ దృష్టికి వచ్చిందని, టి యు సి ఐ నాయకత్వంతో చర్చించి ఉమ్మడి ప్రణాళికను ఆమోదించిందన్నారు. దేశ వ్యాపిత నిర్మాణానికై ఐఎఫ్టియు , టి యు సి ఐ లో విలీనం చేయడానికి ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆంధ్ర ప్రదేశ్ ప్రతినిధులు తీర్మానించినట్లు తెలిపారు. అక్టోబర్ 20 2024న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు జనరల్ బాడీలో విలీన ప్రకటన చేయాలని నిర్ణయించారన్నారు. ఈ బహిరంగ ప్రకటన తర్వాత టి యు సి ఐ గా తెలంగాణలో కొనసాగుతుందని దీనిని కార్మికులు, మిత్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాగర్, ఉపేందర్, రమేష్, మోహన్, ప్రవీణ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా పేరుతో 6 గ్యారంటీల పథకాలు పక్క త్రోవ పట్టించే ప్రయత్నం

### -రైతు రుణమాఫీ పై మంత్రుల పొంతన లేని మాటలు

### -మహిళలకు బతుకమ్మ చీరలు ఎగ్గొట్టిన ప్రభుత్వం



బోనకల్లు: అక్టోబర్ 18. నిజం చెపుతాం :రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పేరుతో 6 గ్యారంటీల పథకాలను ప్రజలకు అందించకుండా పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నాడని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మధిర బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పరిపాలన చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మాయమాటలు చెబుతూ కాలం గడుపుతున్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేటికీ ఆ రైతుల ఖాతాలలో రుణమాఫీ జమ చేయలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు కేవలం 30 శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. ఈ రుణమాఫీ పై ముఖ్యమంత్రి ఒక మాట చెబితే రాష్ట్ర వ్యవసాయ మంత్రి మరో మాట చెబుతూ కాలం వెళ్ళబుచుతున్నారన్నారు. రైతులకు అసలు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరుగుతుందా లేదా అన్న విషయంపై రైతుల్లో గందరగోళ పరిస్థితిని ప్రభుత్వం సృష్టించిందన్నారు. వైరాలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15 నాటికి పూర్తి రుణమాఫీ చేస్తామని ప్రగల్భాలు పలికారన్నారు. మళ్లీ ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 9 సోనియమ్మ పుట్టినరోజు నాటికి మాఫీ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. అంతేకాకుండా ప్రతి రైతుకు కెసిఆర్ ప్రభుత్వంలో ఎకరాకు పదివేల రూపాయలు రైతుబంధు ఇస్తుంటే దానిని 15000 రూపాయలకు పెంచి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రైతులకు పెట్టుబడిగా అందించలేదన్నారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతో వైభవంగా జరుపుకున్న బతుకమ్మ పండుగను ఈ ప్రభుత్వం లో మహిళలు జరుపుకోలేక పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి సీతక్క నాటి ప్రభుత్వంలో నాణ్యత లేని చీరలు మహిళలకు సరఫరా చేశారని నీతులు చెబుతూ ప్రతి మహిళకు రెండు చీరలు మా ప్రభుత్వంలో అందిస్తామని చెప్పారన్నారు. నాణ్యమైన చీరలు ఇస్తామని చెప్పిన మంత్రి దసరా పండుగ నాటికి మహిళలకు బతుకమ్మ చీరలను అందించకుండా పండగ పూట మహిళలను అవమానించిన పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రయోజనం లేని కార్యక్రమాలను చేపడుతూ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. నాటి కెసిఆర్ ప్రభుత్వానికి నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన తీరును ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ పనితీరుపై మండిపడుతున్నారని రాబోవు రోజుల్లో ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, నాయకులు వేమూరి ప్రసాద్, కొనకంచి నాగరాజు, పారా ప్రసాద్, కొమ్మినేని ఉపేందర్, ఇటికాల శ్రీనివాసరావు, మూడవత్ సైదా మంగయ్య, మురళి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్ ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్





టేకులపల్లి అక్టోబర్ 18(నిజం చెపుతాం న్యూస్)– టేకులపల్లి పోలీసు స్టేషన్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపియస్ శుక్రవారం వార్షిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతి పై కేసుల ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, పాత గ్రేవ్, ఎక్సైజ్ కేసులను సమీక్షించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. జిల్లా ఎస్పీతో పాటు ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, సిఐ తాటిపాముల సురేష్, ఎస్సైలు పోగుల సురేష్, బోడు ఎస్సై శ్రీకాంత్, ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రామాలయం అభివృద్ధి జరగాలి

### - కానీ అభివృద్ధి పేరుతో పేదలకు అన్యాయం జరగవద్దు

### - బిఆర్ఎస్ నేతఆకోజు సునీల్ కుమార్

భద్రాచలం అక్టోబర్ 18 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం గ్రామపంచాయతీకార్యాలయంలోసీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి కొరకు గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలో టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ భద్రాచలం రామాలయం అభివృద్ధి జరిగితే భద్రాచలం వాస్తవిలుగా బిఆర్ఎస్ పార్టీగా స్వాగతిస్తామనికానీ అభివృద్ధి పేరుతో ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటూ చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ బొమ్మలు అమ్ముకుంటూ బొమ్మల దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న పేదలకు చిరు వ్యాపారులకు అన్యాయం జరగకుండా ప్రజలందరికీ న్యాయం చేయాలని కోరారు.అభివృద్ధి వల్ల నష్టపోతున్న చిరు వ్యాపారం లెక్క తీసుకొని వారికి ప్రత్యేకంగా ఒక కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి న్యాయం చేయాలని కోరారు.అదేవిధంగా నష్టపోతున్నటువంటి నివాస ప్రజలకు నష్టపరిహారం పాటు వారు కోరుకున్న దగ్గర ఇంటి స్థలం కేటాయించాలని కోరారుఅనంతరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వివిధ కాలనీల సమస్యలపై గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి రాహుల్ కి వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉడతా రమేష్ గుంజా ఏడుకొండలు.బత్తుల నరసింహులు. నోముల రామిరెడ్డి. గోసుల శ్రీనివాస్ .అయినాల రామకృష్ణ .యువరాజ్ బాబు .లక్ష్మణ్ రెడ్డి.బాడిస నాగరాజు తెల్లం రాణి పూజల లక్ష్మి. స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో పలు ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లపై స్పందించాలి

### - మండల విద్యా శాఖ అధికారిణి స్వర్ణ జ్యోతికి వినతి పత్రం అందజేసిన సామాజిక సేవకులు కర్నె బాబురావు.

భద్రాచలం అక్టోబర్ 18 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మణుగూరు పట్టణ ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల పై స్పందించాలని కోరుతూ శుక్రవారం మణుగూరు మండల విద్యాశాఖ అధికారిణి స్వర్ణ జ్యోతికి వినతి పత్రం అందజేసినట్లు సామాజిక సేవకులు కర్నె బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు అనేక ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు చదువు కోవాలి అంటే తల్లిదండ్రులు చదువు కొనాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వాలు ప్రోత్సహించినా కూడా ప్రభుత్వ పాఠశాలలో ఆశించిన స్థాయిలో ఇంకా విద్యాబోధన మెరుగు పడలేదని దీనికి అనేక కారణాలు ఉన్నాయనిఆయనఅభిప్రాయపడ్డారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అనివార్యంగా ఆర్థిక వెసులుబాటు లేకపోయినా అప్పు చేసైనా తమ పిల్లలకు మెరుగైన విద్యను అందించాలనే తపనతో ప్రైవేటు పాఠశాలల వైపు ఆసక్తి చూపుతున్నారని ముద్దొచ్చినప్పుడే సంకనెక్కాలి అన్న సామెతగా బేసిగ్గా ఈ పాయింట్ పైనే ప్రైవేటు పాఠశాలల యజమానులు విద్యను వ్యాపారంగా మార్చుకున్నారు. ఎక్కువ శాతం ప్రైవేట్ పాఠశాలలు మెరుగైన వైద్య అని కళలు క్రీడలని పిల్లల తల్లి దండ్రుల నుండి ముక్కు పిండి మరీ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. చివరికి నిబంధనల కు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు కొనుగోలుకు సంబంధించి పలానా షాపు లోనే కొనాలని అధిక రేట్లకు తాము టై అప్ అయిన బుక్ షాపుల లోనే కొనేలా ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఇంకా అనేక ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గాలి వెలుతురు, మరుగుదొడ్లు ఇంకా మెరుగైన సౌకర్యాలుకూడాకొరవడ్డాయన్నారు.మండలం విద్యాశాఖ అధికారులు స్పందించాలని కోరారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



బోనకల్, అక్టోబర్ 18. నిజం చెపుతాం:బోనకల్ మండల తహసిల్దార్ కార్యాలయం నందు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల తహసిల్దార్ పున్నం చందర్ , రెవిన్యూ ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్ ,రమాదేవి, పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, గుగులోతు పంతు,మండల నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన రమాదేవి



బోనకల్, అక్టోబర్ 18. నిజం చెపుతాం: బోనకల్ మండలం ఎంపీడీవోగా ఉన్నతాధికారులు ఆర్. రమాదేవిని నియమించారు. గతంలో ఏంసూర్, ఎంపీడీవో గా సేవలందించిన రమాదేవి సాధారణ బదిలిలో భాగంగా బోనకల్ ఎంపీడీవోగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ఎంపీడీవోగా రమాదేవి బాధ్య తలు స్వీకరించారు. మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎంపీడీవో చెప్పారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రమాదేవి ని కార్యాలయ సిబ్బంది, పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.